నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శనివారం 21 అక్టోబర్ 2023 : పేజీలు 12

# రైల్వే అండర్ బ్రిడ్జి కొరకు ఎంపీకి వినతిపత్రం



**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** యర్రగుంట్లలో పాత రైల్వేగేటు వద్ద ప్రజల సౌకర్యార్థం అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలనే ప్రతిపాదనను ముందుగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ఎమ్. సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళడం తో ఆయన ఆదేశాలమేరకు కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్.అవినాష్ రెడ్డిని శుక్రవారం సంబటూరు గ్రామంలో కలవడంతో ఆయన వెంటనే స్పందించి, సదరు గుంతకల్లు డివిజన్, రైల్వే డి ఆర్ ఎమ్ మనీష్ అగర్వాల్ కి ఫోన్ ద్వారా విషయం తెలియజేసి సత్వరమే ఈ ప్రతిపాదనను తయారు చేయవలసిందిగా, మ్యాచింగ్ గ్రాంట్ క్రింద ఎంపీ నిధులను కూడా సమకూరుస్తానని తెలియ జేశరన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ఉద్యానవన శాఖ సలహా సభ్యుడు సంబటూరు ప్రసాదరెడ్డి, స్థానిక వైసిపి నాయకులు శివకుమార్, కెవి.సుబ్బారెడ్డి, రామలింగారెడ్డి, కో–ఆప్షన్ సభ్యులు సూర్య నారాయణరెడ్డి, రఫీ, మేడా నాగరాజు, సతీష్, సూరి, రమేష్, గౌస్ తదితరులు పాల్గొని ఎంపీ వైఎస్.అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే ఎమ్.సుధీర్ రెడ్డి కి కృత్ఙతలు తెలియజేశారు.

# కన్యకా పరమేశ్వరీదేవీ సరస్వతీ దేవీ అలంకారంలో కన్యకాంబ



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** శరన్నవరాత్రి ఉత్సవాల్లో నాలుగో రోజున శుక్రవారంఅమ్మవారు సరస్వతీదేవీ (బిందె సేవ) అలంకారం లో భక్తులను కటాక్షించారు. దువ్వూరు వాసవీ కన్యకాపరమేశ్వరిదేవీ ఆలయంలో ఉదయం అమ్మవారికి ఆలయ అర్చకులు లక్ష్మీ నరసింహ మూర్తి ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే యువకులంతా కలిసి బిందె సేవా కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామంలో ప్రతి ఒక్కరు అమ్మవారికి కాయ,కర్పూరం చెల్లించుకున్నారు. సాయంత్రం సరస్వతి దేవి అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారిని వివిధ రకాల పూలతో, ప్రతిమలతో ఆకట్టుకునేలా అలంక రించారు. ఆలయ ప్రాంగణాన్ని పచ్చని మొక్క లతో సుందరంగా తీర్చిదిద్దడంతో భక్తులు తిల కించి పులకించిపోయారు. అమ్మవారిని దర్శిం చుకుని తమను కాపాడమంటూ శరణు వేడారు. వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదం అందించినట్లు కమిటీ చైర్మన్ లింగం పట్టాభిరామయ్య తెలిపారు.

# గ్రామస్థాయిలోనే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు

-అందుబాటులో పరిపాలన భవనాలు

-సంబటూరులో పండగ వాతావరణం

-ప్రారంభోత్సవ వేడుకల్లో డిప్యూటీ సీఎం, ఎంపీ, ఎమ్మెల్యే, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్..



**కమలాపురం మేజర్ న్యూస్:** గ్రామస్థాయిలోనే ప్రజలకు మెరుగైన సౌకర్యాలను అందించి అక్కడే పరిపాలన సౌలభ్యని రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది అందులో భాగంగానే గ్రామ సచివాలయ రైతు భరోసా కేంద్రాలు వైయస్సార్ విలేజ్ క్లినిక్ లు ఏర్పాటయ్యాయి వాటికి అన్ని హంగులతో భవనాలు నిర్మించేందుకు పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిధులు మంజూరు చేశారు అందులో భాగంగానే కమలాపురం నియోజకవర్గం లోని సంబటూరు గ్రామంలో 40 లక్షలతో గ్రామ సచివాలయం భవనం 22 లక్షలతో రైతు భరోసా కేంద్రం 18 లక్షలతో వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ భవనాలను నిర్మించారు. అంతేకాకుండా 5 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ కూడా నెలకొల్పారు ఈ అభివృద్ధి పనులకు శుక్రవారం డిప్యూటీ సీఎం అంజద్ భాషా కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహా మండలి చైర్మన్ ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబులు ప్రారంభించారు, అదేవిధంగా ఈ ప్రారంభోత్సవం సందర్భంగా సంబటూరు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది ఈ పారంపోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులకు రాష్ట్ర ఆర్టికల్చర్ సలహాదారు సంబటూరు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మరథం పట్టారు వారిని గజమాలతో సత్కరించారు. అదేవిధంగా ఈ పారంపోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ సలహాదారు రాజోలు వీరారెడ్డి హాజ్ కమిటీ చైర్మన్ బియస్ గౌస్ లాజం, మండల వైసీపీ అధ్యక్షులు ఉత్తమారెడ్డి, కమలాపురం నగర పంచాయతీ వైస్ చైర్మన్ మారుజోల్లు శ్రీనివాసలురెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ సి పుల్లారెడ్డి, డి.సి.బి వైస్ చెర్మన్ సుబ్బారెడ్డి, జెడ్పి సభ్యులు సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, ఉప మండల అధ్యక్షులు కేశవరెడ్డి , నగర పంచాయతీ వైస్ చైర్మన్‌లు మహమ్మద్ సాదిక్, పైడేల లక్ష్మీనారాయణ రెడ్డి, ఆర్.వి.ఎన్.ఆర్, సర్పంచుల సంఘం అధ్యక్షులు సుబ్బారెడ్డి,శ్రీరాం రమణ, నాగేంద్ర యాదవ్, కౌన్సిలర్ రాజోలి నిఖిల్ రెడ్డి, స్థానిక నేతలు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతో వైద్యసేవలు అందించాలి

## - ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి..




**రాజుపాళెం మేజర్ న్యూస్:** విధుల నిర్వ హణ అనుకోకుండా ప్రజలకు సేవా దృక్పథంతో మంచి వైద్య సదుపాయాలను అందించాలని ప్రొద్దుటూరు శాసనస భ్యులు రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి వైద్య బృందానికి సూచించారు శుక్రవారం రాజుపాళెం మండలం వెలవలి గ్రామంలో ఏర్పాటు చేసిన చివరి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే రాచమల్లు పరిశీలించారు ఇంచార్జి ఎంపీపీ నారాయణరెడ్డి తో కలిసి ఎమ్మెల్యే వైద్యులతో మాట్లాడారు అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయాలనే జగనన్న సంకల్పం రాష్ట్రమంతటా ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మంచి వైద్య సదుపాయాలు అందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాఘవేంద్ర కుమార్ తాహశిల్దార్ ఇందిర రాణి ఎంపీడీవో వెంకటరెడ్డి మండల వైద్యాధికారి మంజుల వైద్య బృందం సభ్యులు వైకాపా మండల అధ్యక్షులు గుద్దేటి రాజారాంరెడ్డి సచివాలయం కన్వీనర్ శేఖర్ రెడ్డి వైకాపా నాయకులు గౌతమ్ రెడ్డి వెంకటరెడ్డి గోవర్ధన్ రెడ్డి రమణారెడ్డి మధుసూదన్ రెడ్డి జ్ఞానానందం తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెక్ కార్యక్రమానికి రాజకీయ పార్టీలన్నీ హాజరు కావాలి

## -జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెక్ కార్యక్రమానికి రాజకీయ పార్టీలన్నీ తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అన్నారు. శుక్రవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో... జిల్లాలో 2024 ఓటరు జాబితా సంక్షిప్త సవరణ అంశంపై వివిధ రాజకీయ పార్టీలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ జిల్లాలో ప్రస్తుతం ఈవీఎంలకు ఫస్ట్ లెవెల్ జరుగుతోం ది. ఇందులో ఇప్పటివరకు ఒక్కొక్కటి 650 చొప్పున సీయు లు, బియులు, వివిప్యాట్ లను పరిశీలించడం జరిగింది. ఇందులో నాలుగు సీయులు, నాలుగు బియులు, మూడు వివి ప్యాట్‌లు డిఫెక్ట్ ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈవీఎంల ఈ ఫస్ట్ లెవెల్ కార్యక్రమానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరవుతున్నారు. కానీ

మిగతా 2లో



# పలుఅభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎంపీ

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:**రాజంపేట పట్టణం నందు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి , జడ్పీ చైర్మన్ అకేపాటి అమర్నాథరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్ రెడ్డి 16వ వార్డ్ సిద్దగుంతల్ సీసీ రోడ్డు ప్రారంభోత్సవం బలిజేపల్లి నందు హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవం రాజంపేట పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. అనేక దశాబ్దాలుగా సుద్ధ గుంతల్లో వర్షం కురిస్తే నీళ్ళు నిల్వ ఉండి ప్రజలు ఇబ్బందులు పడుతుండే వారని, అందువల్ల రోడ్డు నిర్మించడం తో సమస్య పరిష్కారం అయిందని తెలిపారు. అలాగే ప్రజల వద్దకు వైద్య సేవలు తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకున్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందులో భాగంగా బలిజేపల్లి వద్ద హెల్త్ సెంటర్ ఏర్పాటు కావడం ఇది ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారులిఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ వైస్ చైర్మన్లు, పట్టణ వార్డు కౌన్సిలర్లు, వైయస్ఆర్సీపీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతి దేవి అలంకారంలో దర్గా మాతాజీ

**రామాపురం, మేజర్న్యూస్ :**శరన్నవ నవరాత్రుల సందర్భంగా మండలంలోని నీలకంఠ రావు పేట సమీపంలో ఉన్న శ్రీ దర్భా సాయి నగర్ లో కొలువైన శ్రీ సద్గురు దర్గా మాతాజి సరస్వతి దేవి అలంకారంలోను. నీలకంఠరావుపేట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో సరస్వతి దేవి అలంకారముతో శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చింది. బెంగళూరుకు చెందిన వేద పండితులచే ఉదయం నుండి మహా గణపతి పూజలు. గంగపూజ .నవగ్రహాల పూజ. కలశస్థాపన .అభిషేక పూజలు. జపాలు. హోమాలు .తీర్థ ప్రసాదాలు .మహా మంగళహారతి భక్తులకు అందించారు. రాత్రికి శ్రీ చక్ర పూజ కుంకుమార్చనలు చేశారు. పలు ప్రాంతాల నుండి దర్బార్ సాయి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు



# మున్సిపాలిటీ చెత్త బండ్లను ప్రారంభించిన యం పి మిథున్ రెడ్డీ

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:**బిరాజంపేట మున్సిపాలిటీకి రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి మంజూరు చేసిన 15 చెత్త బండ్లను ప్రారంభించారుబిలిబిరాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి రాజంపేట పాత బస్టాండ్ లో ఉన్న దివంగత నేత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి, శ్రీ కృష్ణ దేవరాయలు విగ్రహాల కు ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఎమ్మెల్యే శ్రీ మేడా వేంకట మల్లికార్జునరెడ్డి , జెడ్పీ చైర్మన్ అకేపాటి అమర్ నాథ్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వం మున్సిపాలిటీకి మన ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి మంజూరు చేసిన 15 చెత్త బండ్లను వారు ప్రారంభించారుబిలిఈ కార్యక్రమంలో రాజంపేట మున్సిపల్ వైస్ చైర్మన్లు వార్డు కౌన్సిలర్లు, రాజంపేట మండల అధ్యక్షులు, జేసిఎస్ కన్వీనర్లు, ఎంపీటీసీలు సర్పంచులు, రాజంపేట వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ, ఎమ్మెల్యే సుండుపల్లిలో సుడిగాలి పర్యటన

**సుండుపల్లి, మేజర్ న్యూస్:** శుక్రవారం రోజు రాజంపేట పార్లమెంటరీ సభ్యులు మిథున్ రెడ్డి రాజంపేట శాసనసభ్యులు మేడ వెంకట మల్లికార్జున్ రెడ్డిలు సుండుపల్లి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ఎక్స్ ఎంపీటీసీ బుకే చంద్రయ్య నాయక్ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని వారి స్వృహమునందు నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మండల జెసిఎస్ కన్వీనర్ మైనార్టీ నాయకులు రెహమాన్ స్వగృహమునందు ఆత్మీయ సన్మానాన్ని అందుకున్నారు. అలాగే టీచర్ నాగరాజు నాయక్ గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై తేనేటి పానీయాలు స్వీకరించారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వార్డెన్ కృష్ణంరాజు నూతన గృహప్రవేశానికి హాజరై తేనేటి విందును స్వీకరించారు. అలాగే యర్రపు రెడ్డి ఆనంద రెడ్డిని, అజయ్ రెడ్డిని,పర్యాటక డైరెక్టర్ అజంతా రాణిని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి మండల పరిస్థితులపై చర్చించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి, జడ్పిటిసి ఇస్మాయిల్, వైస్ ఎంపీపీ కదిరి చేను రెడ్డమ్మ, అగ్రి అడ్వైజర్ చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మంత్రి శివారెడ్డి, వైఎస్ఆర్సిపి మండల నాయకులు పాపన్న గారి పల్లి బాబు రెడ్డి,మూడుకు బాబు రెడ్డి, చింటూ రెడ్డి వైకాపా కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# జగనన్నకి చెబుదాం - స్పందనలో ఫిర్యాదుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపండి : కలెక్టర్

**రామాపురం, మేజర్ న్యూస్:** జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, ఆర్డీవో రంగస్వామి, స్పందన కార్యక్రమంలో అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... అధికారులు స్పందన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత కాల పరిమితిలోగా సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల సమస్యలు గ్రామాలలోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో జగనన్నకు చెబుదాం మండల స్థాయి స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా దాదాపు 90 శాతం వరకు ప్రజల సమస్యలు గ్రామాలలోనే పరిష్కరించడం జరుగుతోందన్నారు. మండల స్థాయి స్పందన కార్యక్రమంలో ఎక్కువగా భూ సమస్యలు పరిష్కరించడం జరుగుతోందని భూ సమస్యలన్నీ తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చు నన్నారు. అన్ని శాఖల హెచ్వోడీలు జగనన్నకు చెబుదాం. స్పందన కార్యక్రమానికి రావడం జరిగిందని ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేద్దాం

**- అధికార వైకాపాకు గుణపాఠం చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారు**

**- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అధికార వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో భయానక పరిస్థితులు సృష్టిస్తోందని, ప్రస్తుత తరుణంలో రాజకీయాల్లో కొనసాగాలంటే కేసు,కోర్టు,జైలు, బెయిలుకి అందరూ సిద్ధం కావాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం మదనపల్లె టిడిపి రాజంపేట పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజంపేట పార్లమెంట్ నూతన అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ప్రమాణ స్వీకారం మరియు మాజీ మాజీ అధ్యక్షులు శ్రీనివాస రెడ్డికి వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి ఎస్.ఎం.పర్వీన్ తాజ్,మదనపల్లి నియోజకవర్గం ఇంచార్జి దొమ్మలపాటి రమేష్,పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చెంగల్ రాయుడు,రాజంపేట పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్,రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,దొరస్వామి నాయుడు,విశ్వనాథ నాయుడు,నరసింహ యాదవ్,మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి, సుగావాసి ప్రసాద్ బాబులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 50 ఏళ్ళ చరిత్రలో ఈ స్థాయిలో తప్పుడు కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు.రాజకీయాల్లో కొన సాగాలంటే దైర్యంగా వుండాలని,కేసులకి బయపడ కూడదన్నారు.అధికార పార్టీ వాళ్ళు ఘర్షణ పడితే టిడిపై పార్టీ అధినేతతో సహా కేసులు పెట్టడం జరిగిందన్నారు.నూతన అధ్యక్షులు వారంలో రెండు రోజులు మదనపల్లిలో అందుబాటులో వుంటారని వెల్లడించారు.ఇందులో తంబళ్లపల్లి,మదనపల్లి,పుంగనూరు,పీలేరు నియోజకవర్గాల పార్టీ శ్రేణులకు ఏలాంటి సమస్యలు వచ్చిన పరిష్కరిస్తారన్నారు. కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సూర్య ప్రకాష్,బిసి సెల్ రాష్ట్ర అధికారప్రతినిది గుత్తికొండ త్యాగరాజు,మైనార్టీ నాయకులు ఎస్.ఎం.రఫీ,జన సేన నాయకులు దినేష్‌తోపాటు పెద్దఎత్తున నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# సబ్సిడీ రుణాలతో రైతులు ఆర్థికంగా ఎదగాలి

**పెద్దమండ్యం,మేజర్ న్యూస్:** పెద్దమండ్యం, తంబళ్లపల్లి మండలంలోని రైతులు ఎన్ఎల్ఎస్ఎం, ఎన్ఎల్ఎం స్కీములద్వారా పలురకాల సబ్సిడీ రుణాలు పొంది ఆర్థికంగా నిలదొక్కుకోవాలని మదనపల్లి పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ రంగయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పశువైద్య శాలలో ఏర్పాటుచేసి అధికారుల సమీక్షలో ఆయన మాట్లాడుతూ రైతులు పిఎం ఈజి పథకంలో పాడియావులు లక్షకు 35000 సబ్సిడీతో రుణాలు పొందాలని అదేవిధంగా ఎన్ఎల్ఎం పథకంలో కోటి రూపాయలు వరకు 50 శాతం సబ్సిడీతో గొర్రెలు,పందుల,అరటి కోళ్ల పెంపకం చేపట్టాలన్నారు.ఈ పథకాలకు హేచరీస్, బ్లూడర్, తదితర సామాగ్రి కోళ్ల పెంపకానికి పంపిణీ చేస్తామన్నారు. అదేవిధంగా పాడిపశువులకు దానామృతం, చాప్ కట్టర్లు, ఫాడర్ సీడ్స్, నాలుగు కోతల మొక్కజొన్న విత్తనాలు పంపిణీ చేస్తామన్నారు. ఇప్పటికే రెండు మండలాలకు ఫాడర్ సీడ్ 30 టన్నులు, దానామృతం 25 టన్నులు, మొక్కజొన్న 30 టన్నులు, 34 40% సబ్సిడీతో పంపిణీ చేశామని చెప్పారు. గొర్రెల పెంపకం 100 నుండి 500 గొర్రెల వరకు 50 లక్షల రుణం 50 శాతం సబ్సిడీతో పంపిణీ చేస్తామన్నారు. రాబోయే రోజులకు సైతం పశుగ్రాస కొరత అధిగమించడానికి గత ఏడాది కంటే ఎక్కువగా పాడర్ సీడ్, మొక్కజొన్నలు, నాలుగు కోతల జొన్నలు విత్తనాలు కు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. ప్రభుత్వం పశు సంరక్షణ కోసం ఏర్పాటుచేసిన 1962 అత్యవసర వాహన సేవలు బాగున్నాయని సిబ్బంది పనితీరుపై ప్రశంసించారు.



**ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెక్ కార్యక్రమానికి**

# రాజకీయ పార్టీలన్నీ హాజరు కావాలి

**(మొదటి పేజీ తరువాయి)**కొన్ని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరు కావడం లేదు. ఇదొక ముఖ్యమైన కార్యక్రమం. అన్ని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన కోరారు. అలాగే ఓటరు జాబితా సవరణకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల నుంచి వచ్చిన దరఖాస్తులన్నిటిని తప్పనిసరిగా పూర్తిగా పరిశీలన చేయాలని నియోజకవర్గ ఈఆర్వోలను ఆదేశించారు. తంబళ్లపల్లి, మదనపల్లి, కోడూరు నియోజకవర్గాలలో రాజకీయ పార్టీల నుంచి అందిన వాటిని ఇంటింటికి వెళ్లి పరిశీలన చేసి పరిష్కరించాలని చెప్పారు. ఒకే డోర్ నెంబర్ పై కంటే ఎక్కువ ఓట్లు ఉన్నవి, జంక్ క్యారెక్టర్ ఓట్లను పక్కాగా తనిఖీ చేయాలన్నారు. ఈనెల 27న ముసాయిదా జాబ్ ఓటరు జాబితా పబ్లిష్ చేయడం జరుగుతుందని రాజకీయ పార్టీలకు కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు.ఈ సమావేశంలో జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి, రాజంపేట ఆర్డీఓలు రంగస్వామి, రామకృష్ణారెడ్డి, ఎలక్టోరోల్ రిటర్నింగ్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు రక్ష... జగనన్న ఆరోగ్య సురక్ష

**-ఎంపీపీ సుదర్శన్ రెడ్డి**

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:**జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు శ్రీరామరక్షగా నిలుస్తోందని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం మండలంలోని మద్దిరేవుల గ్రామం ఈడిగపల్లె కస్బా లో సర్పంచ్ చంద్రమ్మ , ఉప సర్పంచ్ సంజీవ రెడ్డి ల అధ్యక్షతన నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటినీ జల్లెడ పట్టి వైద్య సిబ్బంది వైద్యం అందజేస్తూ ఉన్నారన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని అన్నారు. ప్రతి ఇంటికి లబ్ధి చేకూరి ఉంటేనే జగన్మోహన్ రెడ్డినీ ఆశీర్వదించండి అంటూ ఉన్నాడని, మరోమారు మన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డినీ, జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. జగనన్న ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు అండగా నిలుస్తూ ఉన్నరని అన్నారు. గత ప్రభుత్వాల మాదిరి కాకుండా ప్రస్తుతం జగనన్న ప్రభుత్వం మన ఇంటి వద్దకే వచ్చి అనుభవజ్ఞులైన వైద్యులచే వైద్యం అందిస్తుండడం మన అదృష్టంగా

## అప్పుల బాధ తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య



**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు నియోజకవర్గం లోని కాజీపేట మండలం నాగసాని పల్లె గ్రామానికి చెందినజేష్టది రామసుబ్బయ్య వయసు 37 సంవత్సరాలు తండ్రి సుబ్బరాయుడు వృత్తి వ్యవసాయం కులం ఎస్సీ మాల అప్పుల బాధ తట్టుకోలేకతన పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న వైనంఇతనికి ఒక కుమార్తె పోలీసులు కేసు నమోదు చేసే విచారిస్తున్నారు.ఇతనికి ఒక ఏకరం పొలం కలదు, రెండు ఏకరాలు కౌలుకు చేసుకుంటూ, ఒక లగేజీ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.అలాగే ఫైనాన్స్ నందు తెచ్చుకున్న ఆటో కంతులు కట్టలేక, అప్పుల బాధలు భరించలేక కౌలుకు తీసుకున్న పొలం అప్పులు కట్టలేక పంటలు సరైన లాభాలు లేకపోవడంతో తన పొలంలో పురుగుల మందు తాగి చనిపోవడం జరిగింది.

## ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌ని పదవి నుంచి తొలగించాలి



**పుల్లంపేట మేజర్ న్యూస్:** ఎస్సీ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ని ఆ పదవి నుంచి తక్షణం తొలగించాలని పుల్లంపేట దళిత ప్రజాప్రతినిధులు ప్రభుత్వ విప్ కొరమట్ల శ్రీనివాసులకు ఎంపీ మిధున్ రెడ్డికి ఒక ప్రకటన లోవిజ్ఞప్తి చేశారు . పుల్లంపేట మండల సభాభవనంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో దళిత ప్రజాప్రతినిధులు పుల్లంపేట మాజీ సర్పంచి బొమ్మి తొట్టి సుమతి, కొమ్మనవారిపల్లె సర్పంచి రాములమ్మ ,అనంత సముద్రం ఎంపీటీసీ పెంచలయ్య, రెడ్డిపల్లి సర్పంచ్ ఎల్లయ్య ,ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, మండల వ్యవసాయ శాఖ సలహా సభ్యులు సుబ్రమణ్యం లు మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్గా పనిచేయుచున్న మడగం శ్రీనివాసులు నిజానికి టిడిపి కార్యకర్తఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ పార్టీ కార్యకర్తని చెప్పుకుంటూ ప్రజలను అధికారులను నాయకులును మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు ఇతను ఓబులవారిపల్లి మండలానికి చెందిన వ్యక్తి అయిఉండి బ్రతుకుదురునిమిత్తం పుల్లంపేటకుపేటకు వచ్చి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి వత్తాసు పలుకుతూ పెత్తనం చలాయిస్తున్నాడన్నారు ఇతను నిర్మించుకున్న గోడ కూడా అతనే కూలగొట్టుకొని అగ్రవర్ణాల మీద నిరాదార ఆరోపణలు చేస్తున్నాడని నిజానికి అగ్రవర్ణాలు బలహీన వర్గాలు దళితులు ఎంతో అన్యోన్యంగా ఉంటున్నామని దళితులమైన మమ్మలను అగ్రవర్ణాల వారు ఎటువంటి ఇబ్బందులు పెట్టలేదని వారు తెలిపారు. ఇతని అరాచకాలను అడ్డుకోవాలంటే తక్షణం అతనిని పదవి నుంచి తొలగించాలని వారు విజ్ఞప్తి చేశారు

## రోడ్డు ప్రమాదంలో ఉత్తర ప్రదేశ్ వ్యక్తి మృతి



**రాజుపాలెం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వెలవలి గ్రామ సమీపంలో మలుపు వద్ద మోటార్ సైకిల్ అదుపు చేయలేక వాహనాన్ని నడుపుతున్న నసీం(21) అనే యువకుడు శుక్రవారం మృతి చెందినట్లు రాజుపాళెం ఎస్ ఐ రాజగోపాల్ తెలిపారు ఉత్తరప్రదేశ్ రాష్టం బలంపూర్ జిల్లా గుల్ర హసర్వ గ్రామం కు చెందిన నసీం అనే యువకుడు ఇండ్లకు పిఓపి పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు అన్నారు వెలవలి గ్రామంలో పిఓపి పని చేసుకుని తిరిగి పొద్దుటూరు పట్టణానికి వెళుతుండగా మార్గమధ్యంలోని మలుపు వద్ద అతివేగం అజాగ్రత్త వల్ల మోటార్ సైకిల్ నడుపుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుందన్నారు మోటర్ సైకిల్ పై కింద పడిపోయి గాయాలైన నసీంను ఆసుపత్రికి తీసుకువెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు మృతునితోపాటు ఇక్కడికి వచ్చిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సహవాజు ఫిర్యాదు మేరకు ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు

## ఏపీ సిపిఎల్ సంస్థను పరిశీలించిన ఏపీఎండీసి ఎండి

రైల్వే కోడూరు మేజర్ న్యూస్, రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట పరిధిలో ఉన్న ఏపీ సిపిఎల్ సంస్థ ఏపీఎండిసి ఎండి వి జి వెంకటరెడ్డి శుక్రవారం పరిశీలించారు. కందుల మురళీమోహన్ రెడ్డి పలు వివరాలను ఏపి ఎండికి వివరించారు. అదేవిధంగా సంస్థలో మైనింగ్ మిషనరీని క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను తెలుసు కొన్నారు. ప్రాజెక్ట్ ఎలా నడుస్తుంది, మిషనరీ ఏ విధంగా ఉందో, అన్ని వివరాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సిపిఎల్ డైరెక్టర్ జి అశోక్ కుమార్ పలువురు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఏపీఎండీసి ఎండి వెంకటరెడ్డిని కందుల మురళీమోహన్ రెడ్డి ఘనంగా పూలమాలతో సన్మానించారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు సంజీవిని

### - జడ్పిటిసి సభ్యులు కృష్ణయ్య యాదవ్



**దువ్వూరు, మేజర్ న్యూస్:**జగనన్నఆరోగ్య సురక్ష పేద ప్రజలకు సంజీవని అని దువ్వూరు జడ్పిటిసి సభ్యులు మెర్వ కృష్ణయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కృష్ణం పల్లె గ్రామ సచివాలయంలో పంచాయతీ సర్పంచ్ మెరువ నాగులు, జెడ్పిటిసి సభ్యులు మెరువ కృష్ణయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్, ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్, డి ఎం హెచ్ ఓ నాగరాజు, ఎంపీడీవో జగదీశ్వరరెడ్డిలు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న జగనన్న ఆరోగ్య ఎ సురక్ష పథకం ద్వారా ఉచితంగా అందుబాటులోకి వచ్చిన చికిత్స లను అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం. చేసుకోవాలని, ఇక్కడ ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అన్ని రకములైన పరీక్షలు ఉచితంగా చేసి మందులు, అందజేశారు అలాగే కంటి పరీక్షలు ఉచితంగా చేసి మందులు కంటి అద్దాలు కూడా అందిస్తారని, అలాగే పెద్ద జబ్బులను కూడా గుర్తించి మీరు కోరుకున్న ప్రైవేటు వైద్యశాలలో ఉచితంగా ఆపరేషన్లు కూడా ఆరోగ్యశ్రీ ద్వారా చేసి ఇంటికి సిబ్బంది, పెద్ద ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు. పంపుతానని, ఒక్క పైసా కూడా ఖర్చు లేకుండా వైద్యం చేస్తున్నారని, అలాగే ఆపరేషన్ చేయించుకున్న తర్వాత కూడ వారి బ్యాంకు ఖాతాలోకి 5 వేల రూపాయలు డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రోషిని, ప్రత్యేకంగా వచ్చిన డాక్టర్లు చరణ్ కుమార్ శ్యామ్ లు వచ్చిన రోగులందరికీ పరీక్షలు నిర్వహించారు. గత వారం రోజుల నుంచి సిహెచ్ఓ శ్రావణి, ఏఎన్ఎం సుగుణ లు ఇంటింటికి వెళ్లి బిపి షుగర్ వంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అలీఖాన్, ఉపసర్పంచ్ యెమిరెడ్డి ఎల్లారెడ్డి, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు ,ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## టెండరు నోటీసు

నెం. 138 to 143/2023-24 తేది. 20-10-2023

పులివెందుల పురపాలక సంఘము నందు అభివృద్ధి పనులకు సంబంధించి దిగువ తెలిపిన మేరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా టెండర్లు కోరడమైనది.

| వ. నెం | టెండరు నోటీసు నెం | పనుల సంఖ్య | అంచనా మొత్తము |
|---|---|---|---|
| 1 | 138 to 143/2023-24 PADA Grants | 6 | రూ. 155.85 లక్షలు |

బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడింగ్ ప్రారంభపు తేది : 21-10-2023 సా 6.00 గం.ల నుండి
బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడింగ్ ముగింపు తేది. 06-11-2023, మ 3.00 గం.ల వరకు
బిడ్స్ స్వీకరణ చివర తేది. 06-11-2023. మ. 3.30 గంటలకు
బిడ్స్ తెరుచు తేది. 06-11-2023 సా.4.30 గంటలకు

పై పనులకు సంబంధించి టెండర్ల పని వివరములు మరియు తదితర వివరములు సంబంధిత అధికారులను ఆఫీసు పనివేళలలో సంప్రదించవలెయును

కమీషనరు
పులివెందుల పురపాలక సంఘము

## చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజలందరూ తిరగబడి వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిద్దాం




**సింహాద్రిపురం మేజర్ న్యూస్:**వైసీపీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు పై రాజకీయ కక్ష సాధింపులో భాగంగా అక్రమంగా అరెస్టు చేశారని, ఈ అక్రమ అరెస్టుపై ప్రజలందరూ తిరగబడి వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ముందుకు రావాలని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డిలి పిలుపునిచ్చారు. కడప పార్లమెంట్,పులివెందుల నియోజకవర్గం,సింహాద్రిపురం మండలం,బిదినంచెర్ల పంచాయతీ లోని లిబాబుతో నేను-ప్రజావేదిక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఇంటింటికి వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టుపై క్షుణ్ణంగా వివరిస్తూ, కరపత్రాలు పంచి ప్రజానీకంతో మాట్లాడుతూ సంఘీభావంగా ముందుకు కదిలి రావాలని గ్రామస్తులను కోరారు. అనంతరం లిప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ శివయ్య చంద్రశేఖర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ రామిరెడ్డి ప్రకాష్ రెడ్డి, బూత్ ఇంచార్జ్ ఆనందపవన్ కుమార్ రెడ్డి, వెంకటరమి రెడ్డి అన్నవరం పవన్ కుమార్ రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి అజ్జగుట్టు రవితేజ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## వాహనదారులు హెల్మెట్ ధరించాలి

**వేముల మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్క ద్విచక్ర వాహన దారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, వేముల ఎస్ఐ జే .దనుంజయుడు పేర్కొన్నారు.వేముల మండల లోని స్థానిక బెస్తవారిపల్లి కడప పులివెందుల ప్రధాన రహదారి యు సి ఐ ఎల్ క్రాస్ వద్ద శుక్రవారం సాయంకాలం వేముల యస్ ఐ జే దనుంజయుడు తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భం గా ఎస్ ఐ దనుంజయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పకుండా వాహనాలు నడిపేటప్పుడు రోడ్ భద్రత నియమాలు పాటించాలి అని , అలాగే ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించాలని, అంతే కాకుండ ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటాం అని, మండలం లో ఎక్కడైనా ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తే అటువంటి వాహనాల ను సీజ్ చేస్తాం అని వారు పేర్కొన్నారు.ప్రతి వాహనాన్ని ఆయన సిబ్బంది తో తనిఖీ చేశారు,అనంతరం రికార్డ్ లు లేని వాహన దారులకు, హెల్మెట్ లేని వారికి,ఈ చలన విధించారు, ఈ వాహనా ల తనిఖీలో సిబ్బంది, మస్తాన్, నూర్ మహమ్మద్ ఉన్నారు.

## వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలోని మహానంది పల్లె గ్రామపంచాయతీలోని సిద్ధ మూర్తి పల్లె వద్ద ఉన్న వివాదంలో ఉన్న స్థలాన్ని ఆర్డీవో ఆకుల వెంకటరమణ, పరిశీలించారు. శుక్రవారం ప్రజా సమస్యలపై కలసపాడు మండలానికి విచ్చేసిన ఆర్డిఓ మొదట సిద్ధమూర్తి పల్లె వద్ద వలన స్థలాన్ని పరిశీలించి బాధితులకు న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం లింగమయ్య కొండ స్వామి దగ్గరికి వెళ్లే దారిలో ఆర్చి కట్టుకునేందుకు తగిన స్థలం ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రభుత్వ భూమి ఆర్డీవో ప్రమేయం లేకుండా, ఎవరైనా సొంత నిర్ణయాలు తీసుకోవద్దని, అలా తీసుకున్న వారికి శిక్ష ఉంటుందని ఆయన అన్నారు. సర్వే నెంబర్ 276 బిలో 2015 నుండి పెండింగ్లో , ఉన్న భూమిని 8సార్లు సర్వేలు వచ్చి సర్వే చేయించిన ఫలితం లేదని బాధితుడు ప్రవీణ్ తెలిపారు. నాకు రిజిస్టర్ అయిన భూమిని ఇతరులకు ఎందుకు ఇస్తారని ఆయన మాట్లాడారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్డిఓ ముగ్గురిని పిలిచి అందరికీ సమన్యాయం చేస్తానని ఆయన తెలిపారు. అన్యక్రాంతంగా ప్రభుత్వ భూములను దోచుకుంటే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రవీంద్రారెడ్డి, వీఆర్వోలు, బాధితులు పాల్గొన్నారు..

## భూమి పూజ నిర్వహించిన ఎంపీ అవినాష్ రెడ్డి

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** స్థానిక మండల పరిధిలోని కొత్తపల్లి పంచాయతీ ఆటోనగర్ మలుపు వద్ద కల్వర్టుకు, నాలుగు అడుగుల వెడల్పు తో రిలయన్స్ పెట్రోల్ బంకు వద్ద నుండి 350 మీటర్ల మురుగునీటి కాల్వకు కడప ఎంపీ అవినాష్ రెడ్డి శుక్రవారం సాయంత్రం భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, 13వ వార్డు మెంబర్ కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, పలువురు వైసీపీ నాయకులు పాల్గొనగా అనంతరం కొత్తపల్లి పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తేనేటి విందులో ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు, మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, కల్లూరు నాగేంద్ర, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ, శివచంద్ర రెడ్డి తనకు ఆప్తుడని గత 30 సంవత్సరాలుగా తాము రాజకీయాలలో అన్నదమ్ములుగా మెలిగామని అన్నదమ్ముల నడుమ పొరపొచ్చలు సహజమని, అలాంటి సందర్భాలను టిడిపి పావుగా వాడుకొని తమ మధ్య విభేదాలు సృష్టించాలని చూస్తున్నారని, వైసీపీ పార్టీలో తామందరం సోదరులమని సమస్య తమ వద్దకు వస్తే ఏనాటికైనా ఒకటైతామని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఇప్పటికైనా టిడిపి నాయకులు ఆరోపణలు చేయటం మానుకోవాలని హితువు పలికారు.

## గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో వైయస్ మనోహర్ రెడ్డి





**పులివెందుల అర్బన్ మేజర్న్యూస్:** పులివెందుల నగరిగుట్ట ప్రాంతంలో నిర్వహించిన గడపగడప కార్యక్రమానికి వార్డు ప్రజలు మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డికి ఘన స్వాగతం పలుకుతూ స్వాగతించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని శ్రీరామ టెంపుల్ సచివాలయం పరిధిలోని నగిరిగుట్టలో మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ , మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చిన్నప్ప,రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి,వైస్ చైర్మన్ హాఫిజ్ లు వైకాపా నాయకులతో కలిసి గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలను వివరించి జగనన్న ప్రభుత్వంలోఎంత లబ్ధి పొందారోప్రజలకు వివరిస్తూ సచివాలయ వాలంటీర్ల సేవలు మళ్లీ ప్రజలకు దక్కాలంటే జగనన్న ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి రావాలనిప్రజా సంక్షేమమే వైకాపా ప్రభుత్వ లక్ష్యం అని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి అన్నారు.అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగడప గడప మన ప్రభుత్వం కార్యక్రమానికిప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది అని ఎక్కడికి వెళ్ళిన కూడా ప్రజలు స%శీ%తోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీల్లోఇప్పటికే 99 శాతం నెరవేర్చిన ఘనత మన ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి దక్కుతుందన్నారు .నిత్యం ప్రజల కోసం కష్టపడే నాయకుడు మన ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని అలాంటి నాయకున్ని మళ్ళీ మనం ముఖ్య మంత్రిగా చేసుకుంటేనే మనమందరం సంతోషం గా పార్టీలకు,కులాలకు,మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద వానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందడం జరుగుతుంది వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి, కౌన్సిలర్లు, పార్నపల్లె కిషోర్, లక్ష్మీ ప్రసన్న, గుల్జార్ బేగం , కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి,వైకాపా నాయకులు దేరంగుల చంద్రమౌళి,పద్మనాభ రెడ్డి, వీరారెడ్డి,సంపత్,డేనియల్, సిద్దయ్య, తమ్మిశెట్టిహరి,సచివాలయ సిబ్బంది, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## పాలస్తీనాపై తక్షణమే యుద్ధాన్ని ఆపాలి

**- పెద్ద నమ్మకద్రోహులు ఇజ్రాయిల్**
**-అమెరికా అండతో ఇజ్రాయిల్ దురాక్రమణ**
**-పాలస్తీనా ప్రజలకు సంఘీభావం**
**-రాయచోటిలోశాంతియుత నిరసన ర్యాలీ**




**రాయచోట, మేజర్ న్యూస్:** ఇజ్రాయిల్ లు 1940 సంవత్సరంలో హిట్లర్ అణిచివేత నుండి తప్పించుకొని ప్రపంచ దేశాలు ఏవి వారిని అనుమతించక పోవడంతో దిక్కు లేక కట్టుబట్టలతో ప్రాణాలు అరి చేతులు పెట్టుకొని శరణు మహాప్రభు అని జన్మని నుండి పాలస్తి నా కు వచ్చి ఆశ్రయం పొందిన ఇజ్రాయిల్ నేడు దుర్మార్గపు ఆలోచనలతో పాలస్తీ నా ప్రజలపై మారణకాండను సృష్టి స్తున్నారని మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, డిసిసి అధ్యక్షుడు అల్లా బకష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాషా ,సిపిఐ, సిపిఎం, నాయకులు నరసింహులు, శ్రీనివాసులు, అన్నారు. పాలసీన ప్రజలపై ఇజ్రాయిల్ దురాక్రమణ, మరణ హెూమానికి వ్యతిరేకంగా,పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా వైసిపి,టిడిపి, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం రాజకీయ పార్టీలు సంయుక్తంగా, కులమతాలకు అతీతంగా శుక్రవారం'అల్లాహు అక్బర్'అంటూ నినాదంతో ప్రారంభమైన ర్యాలీ స్థానిక ఠాణా సర్కిల్ నుండి బంగ్లా సర్కిల్ వరకు శాంతియుత నిరసన ర్యాలీ కొనసాగింది. మన్నారు.పాలస్తీనా ప్రజలకు అన్నం, నీళ్లు, మందులు, ఇంధనం లేకుండా చుట్టుముట్టి అమెరికా అండతో ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని తీవ్రంగా నిరసించండి అన్నారు. ఈ కార్యక్రమంలో జమీయెతే ఉల్మాయేహింద్ రాష్ట్ర సభ్యులు మౌలి ఇందాదుల్లా ఖాన్, షాహి జామియా మసీద్ కమిటీ కార్యదర్శి షాహుల్ హమీద్, సిఐటియు జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, ముస్లిం మైనారిటీ హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర కార్యదర్శి సగీర్, సహారా వెల్ఫేర్ సొసైటీ అమీర్, జిలాన్ తదితరులు పాల్గొని పాలస్తీనీయుల కు తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

## ఆర్బికేల ద్వారా పారదర్శకంగా ఎరువుల అమ్మకాలను చేయాలి

**-జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి**

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లాలోని అన్ని ఆర్.బి.కెలలో పారదర్శకంగా ఎరువుల అమ్మకాలను నిర్వహించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ లోని స్పందన హాలులో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ అధ్యక్షతన కమిటీ సభ్యులు మరియు వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించే రైతన్నలకు అవసరమైన విధంగా ఆర్బికేలలో అందుబాటులో ఉన్న ఎరువులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పారదర్శకంగా సరఫరా చేయాలి. ఎరువుల నిల్వలు ఉండేటట్లు చూడాలన్నారు. ఇందుకు ఆయా మండలంలో ఎరువులు అవసరమున్న రైతులను ముందుగానే గుర్తించి వారికి అవసరమైన సమయంలో ఎరువులను అందించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. అదేవిధంగా వ్యవసాయ శాఖకు అనుబంధంగా ఉపాధి హామీ పనులను కూడా తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మండల వ్యవసాయ అధికారులు రైతు భరోసా కేంద్రాల సిబ్బందితో కలిసి సమన్వయంగా పనిచేయాలని సూచించారు. రైతులకు అవసరమైన వ్యవసాయ మరియు ఉద్యాన పంటలపై కలికిరి మరియు అనంతరాజుపేటలలోని శాస్త్రవేత్తలు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయాన్ని ఒక పండుగగా చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని... జిల్లాలోని రైతన్నలందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వ్యవసాయ అధికారులు తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బి చంద్ర నాయక్ మాట్లాడుతూ ఆర్.బి.కెల ద్వారా ఇప్పటివరకు 8900 మెట్రిక్ టన్నుల ఎరువులు అమ్మారని, ఇంకా 4500 మెట్రిక్ టన్నుల ఎరువులు నిల్వ ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా యందు అన్ని రకాల ఎరువులు 14000 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో ఎక్కడ కూడా ఎరువుల కొరత గాని విత్తనాల కొరత గాని రానీయకుండా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు బోడే షావలి, సహాయ వ్యవసాయ అధికారులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రాఘవేంద్ర మోటార్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాచమల్లు...

– అత్యాధునిక వసతులతో ప్రొద్దుటూరు ప్రజల ముందుకు – షోరూమ్ నిర్వాహకులు సాంబ శివారెడ్డి



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణంలోని ఆటో నగర్ నందు నూతన భవనంలో అధునాతన సౌకర్యాల తో ఏర్పాటు చేసిన శ్రీ రాఘవేంద్ర మోటార్స్, మేసీ ఫెర్గూసన్ ట్రాక్టర్ షోరూంను శుక్రవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూమ్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే, వారికి మంచి లాభాలు రావాలని ఆకాంక్షించారు. అనంతరం షోరూమ్ నిర్వాహకులు సాంబ శివారెడ్డి మాట్లాడుతూ రాఘవేంద్ర మోటార్స్ వారి ఆధ్వర్యంలో ఆటో నగర్ నందు నూతన భవనంలో అధునాతన సౌకర్యాలతో ప్రొద్దుటూరు, పరిసర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం మేసీ ఫెర్గూసన్ ట్రాక్టర్ షోరూంను ప్రారంభించామన్నారు. రైతుల అన్ని అవసరాలకు ఉపయోగపడే 20 రకాల ట్రాక్టర్లు తమ షోరూమ్ లో అందుబాటులో వున్నాయని, 3 నుండి 15 లక్షల వరకు వివిధ రకాల ధరలలో లభించే ఈ ట్రాక్టర్లను దసరా సందర్భంగా ఆఫర్ ధరతో అందిస్తున్నామని వివరించారు. ఫైనాన్స్, లోన్ సౌకర్యం కలదని, కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘు రామిరెడ్డి, దువ్వూరు వైసీపీ నాయకులు, వ్యవసాయ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, ఆప్కాబ్ ఛైర్మన్ మల్లెల ఝాన్సీ రాణీ, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి విచ్చేశారని,ఈసందర్భంగా రైతులకు, బంధువులకు, తదితరులకు, ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ ఆశయం

మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రాష్ట్రం లోని ప్రతి ఒక్కరి ఆరోగ్యమే రాష్ట్ర ప్రగతికి ఆలంబన అని నమ్మి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన పథకమే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వెంకటాపురం సచివాలయం పరిధిలో స్థానిక బాకరాపురం జయమ్మ కాలనీ లోనిప్రాథమికఆరోగ్య కేంద్రం లో వివిధ రకాల వ్యాధుల నిపుణులు అయిన వైద్య బృందం చే పరీక్షలు నిర్వహించి రోగులకు కావలసిన మందులు పంపిణీ చేయడం జరిగింది . కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్ లు బోగ్గిటి పురుషోత్తం డేనియల్,దాసరి చంద్రమౌళి, విజయ్ నాయుడు ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమానికి మునిసిపల్ ఇం చార్జీ వైఎస్ మనోహర్ రెడ్డి ,చైర్మన్ శ్రీ వరప్రసాద్ ,సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి హాజరు అయి పర్య వేక్షించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ కోదిరమణ,వైసీపీ కార్యకర్తలు డేనియల్ బాబు, కమిషనర్ నరసిం హారెడ్డి,శానిటరీ ఇన్స్పెక్టర్ ముంళి,సచివాలయం సిబ్బంది,అంగన్వాడీ సిబ్బంది ,వైద్య సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.



# బీసిల నిజమైన నేస్తం కాంగ్రెస్

– వైకాపా, టీడీపీ లది కపట ప్రేమ – ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

**వేంపల్లె మేజర్‌న్యూస్:** బీసీల నిజమైన నేస్తం కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన వేంపల్లె విలేకరులతో మాట్లాడుతూ 1970 జులై 23న బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 25 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం జీఓ 1793 జారీ చేసిందన్నారు. ఈ రిజర్వేషన్ల ద్వారా లక్షలాది మంది బీసీలు ఉన్నత చదువులు చదివి, ఉద్యోగాలుపొంది ఉన్నత జీవితాలు గడుపుతున్నారన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వాలు 1960లో బిసి కమీషన్, 1974లో బిసికార్పొరేషన్,1975లోబిసి డైరెక్టరేట్, 2006లో వడ్డెర కార్పొరేషన్, 2009లో ఉప్పర, వాల్మీకి, పూసల, భట్రాజుల కార్పొరేషన్లను ఏర్పాటు చేసిందన్నారు. అంతేకా కుండా బిసి హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, స్టడీ సెంటర్లు, ధోభీ ఘాట్లు, గొర్రెల భీమాతదితరవాటిని ఏర్పాటు చేయడంజరిగిందన్నారు. బీసిలపట్ల వైకాపా టిడిపి లది కపట ప్రేమ అని, బీసిలఛాంపియన్లు మేమంటే మేమని ఈ రెండు పార్టీలు డబ్బా వాయించుకోవడంహాస్యాస్పదంగా ఉందన్నారు. బీసిల పట్ల నిజంగా చిత్తశుద్ది ఉంటే బిసి కార్పొరేషన్లకు నిధులు, విధులు, అధికారాలుఇవ్వాలనివైకాపా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు..అందించేందుకు సిఎం జగన్ కృషి

- పేదల పక్షపాతిగా సిఎం జగన్ చరిత్ర సృష్టించారు
- గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజల వద్దకే వైద్య సేవలు
- జగనన్న ఆరోగ్య సురక్షను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
- 6వ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభం



**వేంపల్లె మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ఏపిఐఐసి డైరెక్టర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు, ఎంపిపి ఎన్.లక్ష్మి గాయిత్రి లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక 6వ సచివాలయ పరిధిలో ఎంపిడిఓ మల్లికార్జునరెడ్డి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రజలకు స్పెషలిస్ట్ డాక్టర్లతో కావాల్సిన వైద్య సేవలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పక్షపాతిగా సిఎం జగన్ చరిత్ర సృష్టించారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీలన్ని నెరవేర్చడమే కాకుండా చెప్పని అనేక హామీలు అమలు చేస్తున్న సిఎం జగన్ పాలన అందరికీ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజల ముంగిటకే ప్రభుత్వ పాలన అందించడమే కాకుండా పేద వర్గాల ప్రజల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధితో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న ఘనత కూడా సిఎం జగన్ కు మాత్రమే దక్కుతుందన్నారు. దివంగత నేత డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీతో సేవలు అందించగా, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ వైద్యులు నిజాముద్దీన్, లక్ష్మిప్రియ, మమతప్రియ, పూజిత, ఆనంద్, వార్డు సభ్యులు నరసింహగౌడ్, సునీల్, వైకాపా యువ నేత కసిరెడ్డి ఆదినారాయణరెడ్డి, సచివాలయ కన్వీనర్లు పుల్లయ్యతోట నగేష్, గంగాధర్, విఆర్ఓ రామాంజనేయులు, సచివాలయ కార్యదర్శి చరణ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అవగాహన,శిక్షణా కార్యక్రమం



**పెనగలూరు మేజర్‌న్యూస్ :** శుక్రవారం మధ్యాహ్నం పెనగలూరు మండలం నందు జరిగిన జగనన్న ప్రభుత్వం చేసిన నిజమైన అభివృద్ధిని ప్రతి ఇంటికి తీసుకెళ్లేందుకు వైఎస్ఆర్పిపి నాయకులు, కార్యకర్తలు చేపడుతున్న "ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే"కార్యక్రమ అవగాహన,శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి అన్నమయ్య జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ , ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి. మండల కన్వీనర్‌చక్రపాణి,మండలవ్యవసాయసలహామండలిచైర్మన్ సిద్దవరం శ్రీనివాసులు రెడ్డి,జెడ్పీటీసీ సుబ్బరాయుడు ,బిసి కార్పొరేషన్ డైరెక్టర్ గుండ్లూరు ఈశ్వరయ్య,మండల జెసిఎస్ కన్వీనర్ వెంకటరెడ్డి, సర్పంచ్ చిన్న వెంగల్ రెడ్డి,ప్రతాపరెడ్డి,సర్పంచులు,ఎంపీటీసీలు,వాలంటీర్లు, కార్యకర్తలుపాల్గొన్నారు.

# వాసవి మాతను దర్శించుకున్న ఎంపీ అవినాష్



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక శ్రీకన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో వాసవి మాతను కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎంపి అవినాష్ కు దుశ్శాలువతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. జడ్పీటీసి ఎమ్.రవికుమార్ రెడ్డి, ఏపిఐఐసి డైరెక్టర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, సర్పంచ్ఆర్.శ్రీనివాసులు, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రి, ఎంపిటిసిలు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో ఉన్నత శిఖరాలు

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** విద్యార్థులు విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని యర్రగొండ పాలెం లోని నలంద విద్యా సంస్థల అడ్మినిస్ట్రేటర్ పెమ్మి సాయి చంద్రహాస రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక గ్రంథాలయంలో జరుగుచున్న ఉయ్ లవ్ రీడింగ్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. గ్రంథాలయానికి వచ్చిన విద్యార్థులకు కథలు చెప్పడం, పుస్తకాలు చదవడం, పాటలు పాడడం వంటి పోటీలు నిర్వహించారు. విజేతలతో పాటు గ్రంథాలయానికి వచ్చిన ప్రతీ విద్యార్థికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రహాస రెడ్డి మాట్లాడుతూసెలవుదినాలలో సైతం జన విజ్ఞాన వేదిక నాయకులు దాదాపీర్, ఖాసీం వల్లి చొరవ తీసుకొని విద్యార్థులను గ్రంథాలయానికి రప్పించి వారిలో పుస్తక పఠనాభిలాషను కలిగించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుని విజ్ఞాన వంతులై ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు.గ్రంథాలయానికిత్వరలోనే కొన్ని పుస్తకాలను అందజేస్తాన్నారు.అలాగే గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఆఫ్రిది, ,రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్, పాఠకులు మనోహర్, పీర్ బాషా, తదితరులు పాల్గొన్నారు.



# రాజంపేట పార్లమెంట్ టిడిపి మీడియా కో-ఆర్డినేటరుగా ఎం.శ్రీనివాస్ యాదవ్

## - నియామకం పత్రం అందజేసిన రెడ్డెప్పగారి శ్రీనివాసులు రెడ్డి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాజంపేట పార్లమెంట్ టిడిపి మీడియా కో-ఆర్డినేటరుగా మైసూర్ శ్రీనివాస్ యాదవ్ ను తెలుగుదేశం దేశం పార్టీ పొలిటిబ్యూరో మెంబర్ మరియు రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసులు రెడ్డి నియమించడం జరిగింది.ఈ ఏడాది జూన్ 7వ తేదిన చేసిన నియామకానికి శుక్రవారం మదనపల్లె టిడిపి పార్లమెంట్ పార్టీ కార్యాల యంలో నూతన అధ్యక్షులతో కలసి మైసూర్ శ్రీనివాస్యాదవ్కునియామక పత్రాన్ని అంద జేశారు.అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి నియోజక వర్గం,పెద్దమండ్యం మండలం,బండ్రేవు గ్రామానికి చెందిన మైసూర్ శ్రీనివాస్ యాదవ్ ను రాజంపేట పార్లమెంట్ మీడియా కో-ఆర్డినేటర్ నియమిం చడం జరిగింది.గడచిన 13 సంవత్స రాలు గా మీడియాలో పనిచేసిన అనుభవం ఉండటం, గతంలో పెద్దమండ్యం మండల తెలుగు యువత అధ్యక్షుడిగా ఉమ్మడి చిత్తూరు జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శిగా అలాగే మాజీ సర్పంచుగా సేవలు అందించాడు.పార్టీకి విధే యతతో అందిస్తున్న సేవలను గుర్తించి తంబళ్లపల్లి నియోజకవర్గం ఇన్చార్జ్ శంకర్ యాదవ్ ఆశీస్సులతో పొలిట్ బ్యూరో మెంబర్ శ్రీనివాసులు రెడ్డి అవకాశం ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చె న్నాయుడు,పొలిట్ బ్యూరో మెంబర్ శ్రీనివాస్ రెడ్డి,తంబళ్లపల్లి ఇంచార్జిశంకర్యాదవ్ తోపాటు తనకు అవకాశం రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి మైసూర్ శ్రీనివాస్ యాదవ్ ధన్యవాదములు తెలిపారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే పూర్తి చేయాలి



**సిద్దవటం మేజర్ న్యూస్ :** రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేని వాలంటీర్లు పూర్తి చేయాలని పెద్దపల్లి పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి తెలిపారు.శుక్రవారంపంచాయతీ కార్యాల యంలో ఆయనమాట్లాడుతూ28న పెద్దపల్లి పం చా యతీలోజగనన్నఆరోగ్యసురక్ష కార్యక్రమం జరు గుతుందన్నారు.అలాగేవాలంటీర్లువారి పరిధి లోని గృహలబ్ధిదారులచేఆరోగ్యశ్రీయాప్నుడౌన్లోడ్ చేయి ంచాలన్నారు.అంతేగాక లబ్ధిదా రులచే ఆయుష్మాన్ భారత్ ఈకేవైసీ చేయించాలని ఆయన తెలిపారు.

# యుఎస్ఓ బెస్ట్ స్కూల్గా శ్రీ విద్యాధరి




**పులివెందుల మేజర్ న్యూస్ :** యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ వారు మేఘాలయలో నిర్వహించిన 61వ జాతీయ బాలల కాన్ఫరెన్స్ మరియు పిల్లల పండుగ పోటీలు ఈనెల 16వ తేదీ నుంచి 19వ తేదీ వరకు మేఘాలయల్లోని యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మేఘాలయలో నిర్వహించారు ఇందులో దేశ వ్యాప్తంగా16 రాష్ట్రాలు పాల్గొన్నాయి శ్రీ విద్యాధరి విద్యా సంస్థలు చిన్నారులు. ఈ పోటీలలో బెస్ట్ స్కూల్ అవార్డుతో పాటు గ్రూప్ డాన్స్ పోటీలలో తృతీయ స్థానాన్ని ఆంగ్ల భాషలో ప్రదర్శించిన నాటికల పోటీలలో ద్వితీయ తృతీయ స్థానాలతో పాటు హిందీ ఆంగ్ల భాషలో నిర్వహించిన వక్తృత్వ పోటీలలో కన్సోలేషన్ బహుమతిని అలాగే గ్రూప్ డాన్స్,బీ సోలో సింగింగ్,బీ శాస్త్రీయ నృత్య విభా గంలో కన్సోలేషన్ బహుమతులను రిటైర్డ్ విశ్రాంత ఐఏఎస్ మరియు అస్సాం పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్గా వ్యవహరించిన రాజీవ్ బోరే మరియు దూరదర్శన్ అస్సాం డైరెక్టర్ ఉన్న అశోక్ లహెూటిచేతులమీదుగా అందుకున్నారు మొత్తంగా 8 బహుమతులను వివిధ విభాగాలలో చిన్నారులు గెలుపొందారు.ఈ కార్యక్రమంలో యూఎస్ఓ న్యూఢిల్లీ వారి సెక్రటరీ జనరల్ నీనా జైన్ ,శ్రీ విద్యాధరి సంస్థల కరస్పాండెంట్ నాగరాజు తో పాటు సీఈఓ భాను ప్రకాష్ ఉపాధ్యాయినీలు రజిని. వల్లి ప్రసన్న, రేఖ, రాణిలు, పాల్గొన్నారు..

# సామూహిక సీమంతం కార్యక్రమంలో పాల్గొన్న రాజకీయ ప్రముఖులు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అకేపాటీ ఎస్టేట్ నందు జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఆయన సోదరుడు ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు వారి ఆధ్వర్యంలో దాదాపు 2000 మంది పైగా సామూహిక సీమంతం మహాస్వామి జరిపించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి కోడూరు శాసనసభ్యులు కొర ముట్లశ్రీనివాసులుశాసనమండలి సభ్యులు రామ సుబ్బారెడ్డి స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డిఆప్కోస్ చైర్మన్ ఝాన్సీ , కడప మేయర్సురేష్బాబుపాల్గొనిగర్భిణీ స్త్రీలకు వారం దరూ ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట నియోజకవర్గ ఎంపీటీసీలు జడ్పీ టీసీలు సర్పంచులు స్టేట్ డైరెక్టర్లు ప్రజాప్రతి నిధులువైఎస్ఆర్సిపిముఖ్య నాయకులు కార్యకర్తలు వైద్య సిబ్బంది ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.



# ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి

## - సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



**సింహాద్రిపురం మేజర్న్యూస్ :** సింహాద్రిపురం మండలం కోవరంగుట్టపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని లోమడ, కోవరంగుట్టపల్లె, బలపనూరు గ్రామాలలో ఫ్రైడే-డ్రైడే సందర్భంగా ఇంటింటా ఫీవర్ సర్వే,లార్వా సర్వే నిర్వహించి మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవ గాహనా కల్పించడ మైనది. ఈ కార్యక్రమములో సబ్- యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ మంచినీటి నిల్వలలో పెరిగే అనాఫిలిస్ దోమ మలేరియా వ్యాధిని వ్యాప్తి చేస్తాయి. ఇంటి పరిసరాల్లోని చిన్న చిన్న నీటి నిల్వలలో పెరిగే ఏడిస్ దోమ డెంగీ చికెన్ గున్యా వ్యాధిని వ్యాప్తి చేస్తాయి. మురికి నీటి నిల్వలలో పెరిగే క్యూలెక్స్ దోమ బోదవ్యాధి. మెదడువాపు వ్యాధిని వ్యాప్తి చేస్తాయి. దోమల వ్యాప్తిని అరికట్టుటకు తీసుకో వలసిన చర్యలు ఇంటి మురికి కాలువలో చెత్త చెదారం వేయకూడదు. మురికి నీరు ఎప్పుడూ పారినట్లు చూడాలి. కొళాయిల లీకేజి అరికట్టంలి లేకపోయినచో నీరు నిలిచి దోమల ఉత్పత్తి జరు గును. ఎయిర్ కూలర్ లోని నీటిని వారానికి ఒకసారి మార్చాలి. ఇంటి పరిసరాలలో నీరు నిలువ కుండా చూడాలి. మురికి నీరు నిల్వలో వారాని కొకసారి కిరోసిన్ ఆయిల్ లేక వాడిన ఇంజను ఆయిల్ చల్లంలి, దోమల పుట్టుక వుండదు. ఇంటి పరిసరాలలో పనికిరాని పడవేసిన తొట్లు, డబ్బాలు, టైర్లు, కొబ్బరిచిప్పలు మొదలగు వాటిలో వర్షపు నీరు చేరి దోమల ఉత్పత్తి జరుగును. అలాంటి వాటిని తొలగించంలి. ఇంటి పై కప్పు వున్న ట్యాంకులకు మూత అమర్చాలి. లేకపోతే దోమలు గ్రుడ్లు పెట్టి పెరుగుతాయి. నీటిని వారానికి పైగా నిలువ నివ్వకూడదు. వారానికి ఒకసారి నీరు మార్చి నింపుకున్నట్లయితే దోమల బెడద వుండదు. పూలకుండీలలో, ఇంటి పైకప్పుపై నీరు నిలువనివ్వకూడదు.సెప్టిక్ ట్యాంకు గ్యాస్ పైపులకు జాలీలు అమర్చంలి . ప్రతి శు క్రవారం తప్పనిసరిగా డ్రైడే పాటించి అన్ని నీటి నిల్వలను,పాత్రలనుశుభ్రపరిచి తిరిగి నీరు నింపు కోవలెను.అనీసిద్దయ్యఅన్నారు. కార్యక్ర మములో హెల్త్ సూపర్ వైజర్. ఖలీల్ భాషా. సి.హెచ్.ఓ. రెడ్డమ్మ, ఆరోగ్య కార్యకర్తలు. నూరీ, రాజేశ్వరీ,లక్ష్మి ఆశాకార్యకర్తలు.శుదేష్ణ,శైలజ,శివకామేశ్వరీ, అం కాలమ్మ, గంగాభవాని,విజయ నిర్మల పాల్గొన్నారు.

# అర్బన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన కరుణాకర్ కలిసిన మేకల



**జమ్మలమడుగు మేజర్న్యూస్ :** జమ్మలమడుగు అర్బన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన కరుణాకర్ నీ యస్సీ ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈసందర్భంగా మేక లఆంజనేయులుమాట్లడుతూస్టేషన్కివచ్చే యస్సీ ఎస్టీ కులాల వారికి న్యాయం చేయాలని కోరగా తప్పకుండా న్యాయం చేస్తామని స్టేషన్కి వచ్చే ప్రతి ఒక్కరికీన్యాయంచేస్తామని హామీ ఇచ్చారనీ తెలిపారు.అనంతరం పూల మాల తో ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో బీసీ నేత చాపల ముని స్వామీ, కాంట్రాక్టర్స్ సుక్కా కిరణ్, సుక్క భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు



**జమ్మలమడుగు మేజర్న్యూస్ :** శరన్నవరాత్రి మహెూత్సవాలు పురస్క రించుకొని శుక్రవారం అమ్మవారి ఆల యాలు భక్తజనంతోసందడిగాకనిపించాయి.అమ్మ వారి నివివిధరూపాల్లో అలంకరించి పూజిం చారు. మండలంలోపుణ్యక్షేత్రమైన కన్యతీర్థం లోని శ్రీ బాల త్రిపుర సుందరి దేవి ఆలయంలో అమ్మ వారుసరస్వతిదేవిఅలంకారంలోభక్తులకు దర్శ నమిచ్చారు.ఉదయంఅమ్మవారికిగణపతి పూజ, నవగ్రహ పూజ, అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలునిర్వహించారు.ఆలయకమిటీనిర్వా హకులుభక్తులకుతీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# వాసవి కన్యాకాపరమేశ్వరి మాతకు ఆండాల్ కిరీటం అందచేసిన వంకదార కుటుంబం



**మైదుకూరు మేజర్న్యూస్ :** వాసవి కన్యాకాపరమేశ్వరి మాతకు ఆండాల్ కిరీటంఅందచేసినవంకదారకుటుంబం మైదుకూరు వాసవి అమ్మవారికి సుమారు 1.250కేజీలమధురయిఆండాల్ వెండి కిరీటంను కీశే లు వంకదార కృష్ణయ్య ధర్మపత్ని వసంతమ్మ వీరి కుమారులు సురేష్ నిరంజన్ శ్రీనివాసులు రఘు లు వారి కుటుంబ సభ్యులు అందచేశారు వీరికి అధ్యక్షులు సూరిశెట్టి శివ వెంకట ప్రసాద్ గుప్తా పూజలు చేయించి ఘనంగా సన్మానం చేశారు సెక్రెటరీ దారిశావరహాలు సునీల్ కోశాధికారి ఏలిశెట్టి గురు ప్రసాద్ పాల్గొన్నారు.

# చంద్రబాబు కోసం సాయిబాబా టెంపుల్లో పంతగాని పూజలు

**రైల్వే కోడూరు మేజర్న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జైలు నుండి బయటకు రావాలని , టిడిపి నాయకులు,రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ , జనసేన నాయకులు రైల్వే కోడూరు లోని సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి చంద్రబాబు నాయుడు క్షేమంగా బయటకు వచ్చి రాష్ట్ర ప్రజల పిలుపుమేరకు ఈసారి జరగబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొంది, రాష్ట్రాన్ని ,ప్రజలను పరిపాలించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బొక్క సం సునీల్, కూని చంద్రయ్య, బిసి నాయకులు అమర్, కస్తూరి దినేష్నాయుడు,కిషోర్జనసేననాయకులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం...



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్**: బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధిలో తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆదేశాలతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు వైద్య పరీక్షల నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ కమిషనర్ మనోహర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఈ కార్యక్రమాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే బి. కొత్తకోట మండలం గోళ్లపల్లి పంచాయతీ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో శంకరయ్య మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మహమ్మద్ అన్సారి, బి.కొత్తకోట టౌన్ జేసిఎస్ కన్వీనర్ పసుపులేటి మోహన్ బాబు, టౌన్ అధ్యక్షుడు చిన్నికృష్ణ, సచివాలయ కన్వీనర్లు రమేష్ రెడ్డి, శ్రీనివాసులు, డాక్టర్ పురుషోత్తం నాయక్, వైద్య సిబ్బంది, వాలంటీర్లు, ఆశా వర్కర్లు, అధికారులు, వైసీపీ నాయకులు, సచివాలయ గృహ సారథులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

**కాశి నాయన మేజర్ న్యూస్** : గొంటువారిపల్లి గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో . వైసిపి బద్వేల్ నియోజకవర్గ నాయకులు మండల అధ్యక్షుడు నల్లేరు విశ్వనాధ రెడ్డి , కాశినాయన మండల జడ్పిటిసి డి . సత్యనారాయణ రెడ్డి ఈ శిబిరంను సందర్శించి "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమం వల్ల కలిగే ముఖ్య ప్రయోజనాలను ప్రజలకు వివరించటం జరిగినది. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలందరు సద్వినియోగం చేసుకొవలసిందిగా కోరారు. ఈ కార్యక్రములో కాశినాయన మండల ఉపాధ్యక్షులు బి .భాస్కర్ రెడ్డి , గొంటువారిపల్లి సర్పంచ్ బి .పిచ్చిరెడ్డి ,కే .హుసేనయ్య కే .వెంకట రెడ్డి ,గొంటువారి పల్లి సచివాలయ వైస్సార్సీపీ. ముఖ్య నాయకులు, ప్రజలు, వైస్సార్సీపీ. సీనియర్ నాయకులు బి .ఓబుల్ రెడ్ , బి .రాజనారాయణ రెడ్డి గారు, పి .వేణుగోపాల్ రెడ్డి ,కాశినాయన మండల అధికారులు వాలంటీర్లు ప్రజలు సచివాలయ సిబ్బంది వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



**ప్రొద్దుటూరు మేజర్న్యూస్** : మండలంలోని కామనూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సోముల వారిపల్లె రెండవ సచివాలయం ఈశ్వర రెడ్డి నగర్ లో ఈశ్వర్ రెడ్డి నగర్ కు చెందిన ప్రజలకు ప్రభుత్వ ప్రాథమి కోన్నత పాఠశాల ఈశ్వర్ రెడ్డి నగర్ వద్ద మండల అభివృద్ధి అధికారి కుల్లాయమ్మ ఆధ్వర్యంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష ఈ వైద్య శిబిరం లో పాల్గొన్న యం.పీ.పీ.సానబోయున శేఖర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్యంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ను జిల్లా ఇంచార్జి కలెక్టర్ గణేష్ కుమార్ పర్యవేక్షించారు. సిబ్బందికి సలహా సూచన లు చేశారు. వైద్య శిబిరం లో 512 మంది ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య సమస్య లకు డా. హనీఫ్ బాబ డా. మహాలక్ష్మి. డా. షేక్ జరీనాడా. షేక్ హూసేన్ భాష మరియు ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ తేజ సేవలను అందించారు .మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఐసీడీయస్ వారు సీడీపీఓ అరుణ కుమారి సూపర్ వైజర్ ఈశ్వరి ఆధ్వర్యాన పోషకాహర కౌంటర్ ను ఏర్పాటుచేసి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక ఆహార పదార్థాలను కౌంటర్ లో ప్రదర్శించి నారు. ఈ కార్య క్రమంలో యంపీటీసీ లక్ష్మిదేవి ఉప సర్పంచ్ క్రిష్ణారెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్ రెడ్డి తాహ్సిల్దార్ నజీర్ అహ్మద్ ఏఓ బాలన్న పంచాయతీ కార్యదర్శులు హరినాథ్ ,శివ కేశవ వీఆర్వో పెద్ద సుబ్బరాయుడు సీహెచ్ఓ క్రిష్ణమ్మ సూపర్ వైజర్ బి.ఏ.వర ప్రసాద్, చంద్ర కళ , ఫార్మాసిస్టు శ్రీధర్, డీఈ ఓ దేవరాజ్, ప్రసన్న ఆరోగ్య సిబ్బంది గంగ తులసి గాయత్రి సుబ్బయ్య చంద్ర శేఖర్ లక్ష్మినారాయణ శ్రీనివాస్ ఆరోగ్య మిత్రకెజియ సచివాలయసిబ్బంది వెంకట సుబ్బ య్యవం శీకృష్ణరెడ్డి రామతులసి మురళీకృష్ణ సురేష్ ఆశా కార్యకర్త లు కరుణామణి చంచమ్మ సాలమ్మ శ్రీదేవి అంగన్‌వాడీకార్యకర్తలుబి. నాగమణి యస్. నూర్జహాన్ ప్రజలు పాల్గొన్నారు.



## గోపవరం పంచాయతీలో ఉప సర్పంచ్ ప్రమాణ స్వీకారం



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** : వైసీపీ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరుగుతుందని శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గోపవరం పంచాయతీ ఉప సర్పంచ్ గా రమాదేవి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ గతంలో గోపవరం పంచాయతీ ఎన్నికలలో వైసీపీని ప్రజలు విశేషంగా ఆదరించారని, గత 10 సంవత్సరములుగా తమ పార్టీకే ప్రజలు పట్టం కడుతున్నారని ఇది ఆనందకరమైన విషయమన్నారు. ఇటీవల సర్పంచ్ ఎన్నికలలోమోషే సర్పంచ్ గా నిలవగా అగ్రవర్ణాల వారికి ఉప సర్పంచ్ పదవి దక్కగా ఆ రోజేఅప్పటి ఉపసర్పంచ్‌రాఘవరెడ్డికి రెండున్నర సంవత్సరాలు కొనసాగి, తర్వాత బిసి మహిళ రమాదేవికి ఆ పదవి ఇవ్వాలని నిర్ణయించా మన్నారు. ఆ తరుణంలోనే ప్రస్తుతం రాఘవ రెడ్డి పదవికి రాజీనామా చేయడం, రమాదేవి ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్ర మంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పో రెడ్డి నరసింహ రెడ్డి, గోపవరం సర్పంచ్ మోషే, మాజీ సర్పంచ్ దేవీ ప్రసాద్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రాఘవ రెడ్డి, ఎంపీటీసిలు ఓబయ్య యాదవ్, భూసం రవి, ఆసం దస్తగిరి రెడ్డి వార్డు మెంబర్స్ ఆదినారాయణ రెడ్డి, మధు, సిద్దయ్య, కేటశవ, వైసీపీ నాయకులు కొండయ్య, వెంకట రాముడు, సురేష్,శరత్ బాబు, అజీజ్, తిరుమలయ్య, సురేష్, జాకీర్, శివారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

– మిట్స్ కళాశాలలో అవగాహన సదస్సు



**కురబలకోట,మేజర్న్యూస్** : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఎం.సి.ఏ మరియు ఏం.బి.ఏ విభాగం వారు రోల్ అఫ్ నాలెడ్జి మేనేజ్మెంట్ సక్సెస్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా డాక్టర్ సుదాబత్తుల విజయ కుమార్,చైర్మన్ సుదాబత్తుల గ్రూప్ అండ్ సుధామ ఫౌండేషన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రంగాలలోను జ్ఞానాన్ని (నాలెడ్జి) పెంచుకోవాలని అన్నారు. ప్రతి రోజు న్యూస్ పేపర్లు చదవడం ద్వారా మన సమాజంలోను మన చుట్టూ జరుగుతున్న విషయాలను మనం గ్రహించవచ్చునన్నారు. అందలో గల సమస్యలు,జరుగుతున్న పరిణామా లను దృష్టిలో ఉంచుకొని,తద్వారా నూతన ఆలోచనలతో వ్యాపారవేత్తలుగా ఎదగడానికి ఒక మార్గాన్ని మనం ఎంచుకోవచ్చునన్నారు. ప్రస్తుతం ప్రతి విద్యార్థి మొబైల్ ఫోనుపై ఎక్కువ మొగ్గు చూపుతుంటారు. అలా కాకుండా వారి స్నేహితులతో అనేక విషయాలను నేరుగా పంచుకోవడం ద్వారా క్రొత్త ఆలోచనలకు నాంది పలకవచ్చునన్నారు. విద్యార్థులు ఒకే ఆలోచనలో లేకుండా,మల్టీ డైరెక్షనల్ అన్ని విషయాలలో వారి పరిజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. ఎం.బి.ఏ కానీ,ఎం.సి.ఏ ఏదైనా కూడా ప్రపంచంలో జరుగుతున్న విషయాలను తెలుసుకొనుటకు నెట్వర్కింగ్ చాలా ముఖ్యమన్నారు. బిజినెస్ రంగంలో ముందుగా ఆ బిజినెస్ యొక్క బలాలు,బలహీనతలు చాలా ముఖ్యమని,వాటిని దృష్టిలో ఉంచుకొని వ్యాపారం మొదులు పెట్టాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్షాన్ని సాధించేందుకు కావలసినఅన్నిఅంశాలను ముందుగానే అలవర్చుకోవాలనిఆయనఅన్నారు. కళాశాల పార్క్ సెల్ కోఆర్డినేటర్‌డాక్టర్‌ప్రదీప్‌కుమార్,ఎం.బి.ఏ విభాగాధిపతి డాక్టర్ గీతాదేవి,ఎం.సి.ఏ విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధికి వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ

– చెల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అధికారిణి వి.సునీత



**వేంపల్లె మేజర్ న్యూస్:** మహిళాభివృద్ధికి వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ఎంతో దోహదపడుతుందని వేంపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్, చెల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అధికారిణి వి.సునీత తెలిపారు. శుక్రవారం 6వ సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించారు. అలాగే పౌష్టికాహార పదార్థాల ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 18 ఏళ్లు నిండకుండా ఆడపిల్లలకు వివాహం చేయరాదని సూచించారు. అలాచేస్తే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని తెలిపారు. ప్రసవ సమయంలో బిడ్డతో పాటు తల్లికి ప్రాణాపాయం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు పెళ్లిళ్లు చేసే ముందు జాగ్రత్తగా ఆలోచించాలని కోరారు. బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరూ తమ విధిగా నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. అంతేకాకుండా వైఎస్ఆర్ సంపూర్ణపోషణద్వారా గర్భిణీ, బాలింత మహిళలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ప్రతి ఒక్కరూ వైఎస్ఆర్ సంపూర్ణ పోషణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోసిహెచ్ఓలక్ష్మి,సూపర్వైజర్‌బి.నాగరత్న, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశాలు, మహిళా పోలీసు సునిత తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఓఎస్‌డి అనిల్ కుమార్ రెడ్డి

**పులివెందుల మేజర్న్యూస్ :** మోడల్ టౌన్‌లో భాగంగా పులివెందుల పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సమావేశాన్ని సంబంధిత అధికారులతోఓఎస్‌డీ అనిల్ కుమార్‌రెడ్డి నిర్వహించారు . శుక్రవారం పాడా కార్యాలయంలో మోడల్‌టౌన్ అధికారులు, మున్సిపల్, ఆర్ అండ్‌బీ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. సిటీ సెంట్రమ్, షాపింగ్ కాం ప్లెక్స్,ఉలిమెల్లచెరువుసుందరీకరణపనులు, మినీసెక్రటరేయట్,జంక్షన్లను ఆధునికీకరణ తదితర అభివృద్ధి పనుల క్షేత్రస్థాయి వివరాలను అడిగి తెలుసుకొన్నారు. సమావేశంలోఏవోప్రభాకర్‌రెడ్డి,మున్సిపల్‌కమిషనర్ నరసింహారెడ్డి, ఏడీ శ్రీకాంత్‌రెడ్డి , ఈఈలు సిద్ధారెడ్డి, విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అందరికీ ఆరోగ్యం

**పుల్లంపేట మేజర్న్యూస్ :** ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయమని మండల అధ్యక్షుడు ముద్ద వెంకటసుబ్బారెడ్డి అన్నారు ఆయన శుక్రవారం పుల్లంపేట మండలంలోని అనంతసముద్రం పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్షిత కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కోటి 62 లక్షల కుటుంబాలు ఆరోగ్యవంతంగా ఉండాలన్న ఆశయంతో 45 రోజులు పాటు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని తీసుకువచ్చి ఎంతోమంది పేదల జీవితాల్లో వెలుగులు నింపారని ఆయన తెలిపారు .తండ్రికి తగ్గ తనయుడిగా రెండు అడుగులు ముందుకు వేసి ఆరోగ్యశ్రీని పటిష్టం చేశారని తాజాగా ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలని లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు ఇందులో భాగంగా 485 మందికి వైద్య చికిత్సలు అందించినట్లు ఆయన తెలిపారు వాలంటీర్లు ఆశా వర్కర్లు ఇంటింటా సర్వే చేసి సర్వే చేశారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సానే శేఖర్ మనోజ్ చంద్ర రామ సుబ్బారెడ్డి ఓబులేసు శ్రీజలు నర్సులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## 1980-81బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వేముల మేజర్ న్యూస్ :** వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకున్నారు.. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం,రాజకీయాల్లో ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. వేముల మండలం లోని స్థానిక వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాంశాలలో 1980-81బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో కలిశారు.వేముల మండలం లోని స్థానిక వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనీ పూర్వ విద్యార్థులు శుక్రవారం ఉదయం 1980-81 పదవ తరగతి బ్యాచ్ 44 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ను పూర్వ విద్యార్థులు సాదక్ వల్లి,అబ్దుల్ గఫూర్,రామ సుబ్బారెడ్డి,సాంబ శివ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,చల్లా వెంకట నారాయణ ( వేముల ఎంపీపీ) అధ్వర్యంలో లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 1980-81 సంవత్సరంలో పదవ తరగతి చదివిన సుమారు 100 మంది పూర్వ విద్యార్థులు మరియు వీరికి విద్య నేర్పిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆత్మీయ పలక రింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. అనంతరము విద్య బుద్దులు నేర్పిన ఉపాధ్యాయులుజయరమిరెడ్డి,లక్ష్మిఈశ్వరమ్మ, వన్నురు బాషా, చౌడయ్య, లను ఘనం గా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాద్యా యులు పాల్గొని చక్కటి జ్ఞాపకాలను , అనుభ వాలను నెమరు వేసుకుంటూకార్యక్రమంను విజయ వంతం చేశారు. ఈ కార్యక్రమం మొదటగా జ్యోతి ప్రజ్వలన, వందేమాతర గీతం ఆలాపన అలాగే తమను వదిలి శాశ్వతంగా వెళ్లిపోయిన తోటి 21 మంది సహా విద్యార్థులు మరియు ఉపాధ్యా యులకు మౌన శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఈ బ్యాచ్ విద్యార్థుల వ్యక్తిగత పరిచయం,ఉపాధ్యాయుల ప్రసం గాలు, ఉపాధ్యాయులకు శాలువా,మేమొంటో లతో సన్మాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. పలువురు ఉపాధ్యాయులు చక్కటి ప్రసంగా లతో ఈ కార్యక్రమానికి వచ్చిన వారిని మంత్రముగ్ధులను చేశారు,44 సంవత్సరాలు పూర్తి చేసుకొని ఎక్కడ అందరం కలవడం ఎంతో గొప్ప విషయం అని వారు అన్నారు,అందరినీ ఒకతాటిపైకి తెచ్చిన వారి స్నేహితులను వారు అభినందించారు, 100మంది పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొంది. ఇక నుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసు కోవడంతో పాటు ఈ మధుర జ్ఞాపకాలను తమ తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సాదక్ వల్లి,అబ్దుల్ గఫూర్,రామ సుబ్బారెడ్డి,సాంబ శివ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,చల్లా వెంకట నారాయణ ( వేముల ఎంపీపీ),మాధవ రెడ్డి, చంద్ర మోహన్ రెడ్డి,లక్ష్మీరెడ్డి, గంగిరెడ్డి,ఆనంద రెడ్డి,ప్రకాష్ రెడ్డి,జయ సింహ రెడ్డి,కృష్ణయ్యా, వీర నారాయణ రెడ్డీ,భవాని,రెడ్డి కృష్ణ, రత్నాలు,సరోజమ్మ, గోపాల్,సూర్యనారాయణ రెడ్డి, కెవి ప్రభాకర్,బలవరద రెడ్డి,వెంకట నారాయణ,చందా శివారెడ్డి,పిబివి వెంకట శివారెడ్డి,కృష్ణారెడ్డి,బాలరాజు, చెన్నారెడ్డి, ఉత్తమరెడ్డి, అయ్యవారు రెడ్డి,రాఘవ రెడ్డి,వన్నురు బాషా పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు తో కలిసి పాల్గొన్నారు.




# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## పట్టుగూళ్ల పెంపకంపై రైతులకుఅవగాహన సదస్సు



**నిమ్మనపల్లె మేజర్ న్యూస్:** పట్టు పరిశ్రమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పుత్త రామ్ మోహన్‌గురువారంకొండయ్యగారిపల్లి సచివాలయంలో రైతులకు వైయస్సార్ పట్టుబడికార్యక్రమం నిర్వహించారు.పట్టుసాగు,పట్టుగూళ్ల పెంపకం, ప్రభుత్వంఅందిస్తున్నరాయితీలపైఅవగాహన కల్పించారు. పట్టుసాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నాదని,రైతులుపట్టుసాగు పెంపకంపై మొగ్గుచూపాలని కోరారు. ఆర్బికేల ద్వారా రైతులకు ప్రభుత్వం విత్తనాలను అందిస్తున్నామని తెలిపారు

## శాంతి భద్రతలను కాపాడుతా

### బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఐ హృషి కేశవరెడ్డి..



**కమలాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలో అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపి శాంతి భద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానని శుక్రవారం కమలాపురం పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చి ఎస్ ఐ గా బాధ్యతలు చేపట్టిన హృషి కేశవరెడ్డి అన్నారు, ఈయన పొద్దుటూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లలో ఎస్ఐగా పనిచేస్తూ ఇక్కడికి వచ్చారు, ఇక్కడ పనిచేస్తున్న ఎస్ ఐ చిన్న పెద్దయ్యను వి ఆర్ కు బదిలీ చేశారు. బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ హృషికేశవరెడ్డి మాట్లాడుతూ కమలాపురం మండలంలో ఇకపై అసాంఘిక కార్యకలాపాలకు తావు ఉండదన్నారు అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడైనా జరుగుతుంటే సమాచారం ఇవ్వాలన్నారు, అలాగే గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఘర్షణలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు..


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి


## బాల్యవివాహాలను నివారిద్దాం

**తంబళ్లపల్లి, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి మండలంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాల్య వివాహాలు అరికట్టడానికి అన్ని శాఖల అధికారులు సమిష్టి కృషితో కృషి చేయాలని ఎంఈఓ త్యాగరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో సురేంద్రనాథ్ మాట్లాడుతూ బాల్యవివాహాలతో వారి భవిష్యత్తు అన్ని రకాలుగా తిరుగమనం వైపు నడవడం ఖాయమని ఈ బాల్య వివాహాలపై ఉక్కు పాదం మోపాల్సి ఉందన్నారు. మారుమూల గ్రామాలలో బాలవివాహాల నిర్వహణపై నిఘా పెంచడానికి స్థానికంగా గల అంగన్వాడి కార్యకర్తలు, ఐకెపి మహిళా సంఘాలు, వైద్య సిబ్బంది మరియు ముఖ్యంగా మహిళా పోలీసుల పాత్ర కీలకమని తెలిపారు. తహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ బాల్య వివాహాలు వారి భవిష్యత్తు కు అవరోధంగా నిలుస్తాయని మండల కమిటీతో పాటు నిర్దేశించిన శాఖలకు చెందిన అధికారులు మారుమూల గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిలో చైతన్యం నింపి బాల్యవివాహాల నివారణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు, ఐకెపి ఎపిఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న ఎంఈఓ త్యాగరాజు

## ఎంపీ, ఎమ్మెల్యేకు పాలాభిషేకం...

**బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ :** బి.కొత్తకోట నగర పంచాయతీలో ఈ నెల 17న రాజంపేట ఎంపీ పివి మిథున్ రెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి సొంత నిధులతో పేద మహిళలకు ఉపాధి కొరకు ఉచితంగా 150 కుట్టుమిషన్లను పంపిణీ చేయడం జరిగింది. అందులో భాగంగా శుక్రవారం స్థానిక నగర పంచాయతీ ఆవరణంలో మహిళా లబ్ధిదారులు ఎంపీ పీవీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ పేదలంటే పెద్దిరెడ్డి కుటుంబానికి ప్రాణమని మీ సహాయం మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వైయస్సార్సీపీ ఉపాధ్యక్షులు మాలిక్, నగర పంచాయతీ కమిషనర్ మనోహర్, మేనేజర్ రమాదేవి, రెడ్డమ్మ, సమీవుల్లా, లక్ష్మణ, రాము, సబ్జాన్, డి శశిభూషణ్, సబ్జీ, పవన్ రాయల్, ఢిల్లీ, నజీర్ ఉల్లా, వల్లి బేగ్, తలారి ప్రభాకర్, శీన, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బిందె సేవ మహోత్సవం



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** ప్రొద్దుటూరు చెప్పగానే దేశ వ్యాప్తంగా వాణిజ్య పరంగా రెండవ ముంబైగా, డైమండ్ సిటీగా, సిరిపురం, పసిడిపురిగా, దసరా ఉత్స వాల నిర్వహణలో దేశ వ్యాప్తంగా రెండవ మైసూరుగా పేర్కొంటారు. ఈ రెండవ మైసూరులో గత 6 రోజులుగా వైభవోపేతంగా దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆరవ రోజు శుక్రవారం ఉదయం బిందె సేవ గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. దసరా ఉత్స వాలు నిర్వహిస్తున్న అమ్మవారి శాల, అగస్త్యేశ్వరస్వామి ఆలయం, మహాలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి ఆలయం, లలితా దేవి రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయం, రుణవిమోచనేశ్వర స్వామి సమేత రాజరాజేశ్వరీ దేవి ఆలయం, సాయినాధాలయం, సత్యనారాయణ స్వామి ఆలయం, రాజరాజేశ్వరీ దేవి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం, అమృతేశ్వర స్వామి ఆలయం, చౌడేశ్వరి దేవి ఆలయాల దసరా ఉత్సవ కమిటీ సభ్యులు ఉదయం ఆలయాలలో విశేష పూజలు, హోమాలు నిర్వహించి, అనంతరం అమ్మవారి బిందె సేవ గ్రామోత్సవం పురవీధులలో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కాయ, కర్పూరం సమర్పించారు.

# టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్ష పదవికి చమర్తి వన్నె తీసుకొస్తారు



– రాజంపేట పార్లమెంట్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కితాబు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రానున్న నాలుగు నెలల్లో వైకాపా కూలిపోవడం ఖాయమని,మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని,ఇందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదని రాజంపేట పార్లమెంట్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డిదీమా వ్యక్తం చేశారు.శుక్రవారం స్థానిక రాజంపేట పార్లమెంట్ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూతన జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజుతో కలిసి ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ పోలీసులయితే అక్రమ కేసులు పెట్టారో, అదే పోలీసుల చేత వైకాపా నాయకులపై కేసులు పెట్టి జైలుకు పంపడం జరుగుతుందన్నారు.అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే వైకాపా ను హెచ్చరించారు.జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత తెలుగుదేశం పార్టీలోను పార్లమెంటుల వారీగా పునర్వ్యవస్థీకరించడం జరిగిందని,తాను గత మూడు ఏళ్లుగా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా సేవలు అందించడం జరిగిందన్నారు.గత మూడేళ్లలో పార్టీ అధికారంలో లేకపోయినా ప్రజా సంక్షేమం, కార్యకర్తలు,పార్టీ అభివృద్ధి కోసం పనిచేశామని తెలిపారు.గత మూడేళ్లుగా వైసిపి బెదిరింపులు, అక్రమ కేసులు,దౌర్జన్యాలకు ఇబ్బంది పడ్డ పార్టీ శ్రేణులకు అండగా నిలిచిపోరాడమని గుర్తు చేశారు.చంద్రబాబు నాయుడు నారా లోకేష్ లు ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు సాగి పార్టీని అన్ని విధాలా బలోపేతం చేశామని వివరించారు.లోకేష్ యువగళం పాదయాత్ర అద్భుతంగా జరిగిందన్నారు.జగన్మోహన్ రాజు విద్యా సంస్థలను ఏర్పాటు చేసిన విద్యా ప్రదాత అని సూచించారు.పార్టీలో ఆయనసేవలను గుర్తించి పార్లమెంట్ అధ్యక్షులును చేయడం జరిగిందన్నారు.తనకు అందించిన విధంగానే పార్టీ శ్రేణులు,నాయకులు పూర్తి సహాయ సహకారాలను నూతన అధ్యక్షునికి అందించాలని కోరారు.ఈ పదవికి ఆయన వన్నె తీసుకొస్తారని కితాబులుఇచ్చారు జగన్మోహన్ రాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అధికార వైకాపా గెలవలేమనే నిర్ణయంతోనే ప్రతిపక్ష పార్టీని లక్ష్యంగా చేసుకుని,అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేసే కుట్ర చేసిందన్నారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించి రానున్న ఎన్నికల్లో టిడిపిని విజయ పథంలో నడిపిస్తామని ధీమా వ్యక్తంచేశారు. చంద్రబాబు, నారా లోకేష్ ఆశీస్సు లతో సీనియర్ నాయకులు అండదండలతో అన్నమయ్య జిల్లాకు మంచి నాయకత్వాన్ని అందిస్తామని స్పష్టం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు..

– గాయపడ్డ వారిలో విద్యార్థి పరిస్థితి విషమం...



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్** : రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఎంబీఏ విద్యార్థి సహా మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. బీ కొత్తకోట మండలంలో శుక్రవారం చోటు చేసుకున్న ఘటనపై పోలీసులు బాధితుల కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కోట ఊరు పంచాయతీ, చవట కుంట పల్లెకు చెందిన మారెప్ప కొడుకు ఈ వెంకటేష్ (23) ఎంబీఏ చదువుతున్నాడు. ఉదయం సొంత పనిమీద బైకులో గోల్లపల్లికి వెళ్ళాడు. పని ముగించుకుని తిరిగి స్వగ్రామానికి వస్తుండగా గోల్లపల్లి సమీపంలో కనికలతో చెందిన నాగరాజ బైకులు వేగంగా వచ్చి విద్యార్థి వెంకటేష్ బైకును ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఇద్దరిని, స్థానికులు 108 వాహనంలో మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు వారికి మెరుగైన వైద్యం అందించి వెంకటేష్ పరిస్థితి విషమించడంతో తిరుపతికి వెళ్లాలని సూచించారు. కుటుంబీకులు వెంటనే అతన్ని తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. నాగరాజు మదనపల్లి లోని చికిత్స పొందుతున్నాడు. బి కొత్తకోట పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సరస్వతీ దేవి అలంకరణలో శ్రీ దుర్గామాత అమ్మవారు



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని ఉప్పరపల్లి పంచాయతీ సాయినగర్ లోని శ్రీ భద్రావతి భావనారాయణస్వామి ఆలయంలో ఉన్న శ్రీ దుర్గామాత అమ్మవారు శుక్రవారం భక్తులకు సరస్వతీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, అలంకరణ, గణపతి పూజ, కుంకుమార్చన, దేవీ ఖడ్గమాల, తీర్థప్రసాదాల వినియోగం వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయంకు వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని కాయా, కర్పూరాలను సమర్పించి పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అలాగే మాధవరం-1 గ్రామ పంచాయతీ లోని బంగారుపేట గ్రామ శివాలరులో వెలసిన శ్రీ గంగాభవానీ అమ్మవారు శుక్రవారం సరస్వతీ దేవి అలంకరణలో దర్శన మించారని అలయ నిర్వాహకులు తెలిపారు.

# గొంతు కోసుకుని బ్యాంకు ఉద్యోగి ఆత్మహత్యాయత్నం




**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** ఓ వడ్డీ వ్యాపార కంపెనీ బ్యాంకులో పని చేస్తున్న ఉద్యోగిపై బ్యాంకు అధికారులుబంగారంపోయిందని నింద మోపడంతో మనస్థాపం చెంది గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. మదనపల్లిలో శుక్రవారం కలకలం రేపిన ఘటనకు సంబంధించి ఒకటవపట్టణపోలీసులు,బాధితునికుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మదనపల్లి పట్టణంఎన్టీఆర్‌సర్కిల్‌సమీపంలోకాపురం ఉంటున్న నాగిరెడ్డి కొడుకు రమేష్ (33) పనిచేస్తున్న విభాగంలో కొంత బంగారం తారుమారుకావడంతో ఆ బంగారం తారుమారకు రమేష్‌కారణమనిబ్యాంక్ మేనేజర్ ఒత్తిడి తీసుకొ చ్చారు. దీంతో మనస్థాపానికి గురైన బాధితుడు బ్యాంకులోనే గొంతు కోసుకొని ఆత్మహత్యాయ త్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాధితుల్ని చికిత్స నిమిత్తం హుటాహుటిన స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అతన్ని మెరుగైన వైద్యం కోసం తిరుపతికి వెళ్లాలని డాక్టర్లు సూచించడంతో వారు వెంటనే రుయాకు వెళ్లారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఒకటవ పట్టణ సీఐ మహబూబ్ బాషా తెలిపారు.

# సరస్వతి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన వాసవి మాత

**నందలూరు మేజర్ న్యూస్ :** మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 6 వ రోజు శుక్రవారం సరస్వతి దేవి అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు.**ఘనంగా బింద సేవ :** కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయంబిందసేవకార్యక్రమాన్నిఘనంగానిర్వహించారు.ఆర్యవైశ్య యువకులు బిందెను తలపై ఎత్తుకొని శరభలు పాడుకుంటూ ఆర్యవైశ్యుల ఇంటింటికి వెళ్లి పూజలు అందుకొని తిరిగి కన్యకా పరమేశ్వరి ఆలయానికి చేరుకున్నారు.





# ప్రత్యేక అలంకరణలో శ్రీమత్ కోట చౌడేశ్వరి దేవి...



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని సోంపాల్యం గ్రామంలో వెలసిన శ్రీమత్ కోట చౌడేశ్వరి దేవి దసరా దేవీశరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం అమ్మవారికి అఖండ జ్యోతి వెలిగించి భక్తులకు ఆకర్షణగా నిలిచి ప్రత్యేకదర్శనంఇచ్చారు.ఉదయంనుంచిఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ పూజారులు అమ్మవారికి అలంకరణకు హారతులిచ్చి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని శరన్నవరాత్రి రోజుల్లో దర్శించుకుంటే సర్వ శుభాలు జరుగుతాయని భక్తులు నమ్ముతారు. ఆలయానికి పక్క రాష్ట్రమైన కర్ణాటక సమీప జిల్లాలలోని భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి వచ్చి మొక్కులు తీర్చుకుంటారు.

# పదిమంది పిల్లలకు అక్షరాభ్యాసం

ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త రవి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో పదిమంది పిల్లలకు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రవి సొంత నిధులతో అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రుల వేడుకల్లో భాగంగా శుక్రవారం సరస్వతి దేవి అలంకారంలో అమ్మవారు దర్శనం ఇవ్వగా, సరస్వతి దేవి అలంకారాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో వేద పండితులచే పదిమంది పిల్లలకు సరస్వతి పూజ అనంతరం అక్షరాభ్యాసాన్ని నిర్వహించి సరస్వతి కటాక్షం కలిగేలా అమ్మవారి ఆశీస్సులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# రాయలసీమ అభివృద్ధిని బిజెపికి తాకట్టు పెట్టిన జగన్ సర్కార్




- కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం ఎక్కడ?
- అసంపూర్తిగా ఉన్న రాయలసీమ ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు ఎక్కడ?
- అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన జగన్ మీ ప్రభుత్వాన్ని దించడానికి ప్రజల సిద్ధమయ్యారు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య

**పులివెందుల మేజర్‌న్యూస్ :** స్థానిక కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి దాపు నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ రాయలసీమకు సంబంధించిన ఏ ఒక్క అభివృద్ధి పనిని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తి చేయలేదని అసంపూర్తిగా ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి గాలేరు- నగరి, సుజల స్రవంతి, తెలుగుగంగా, లాంటి ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కేటాయించలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో ప్రభుత్వం నడుస్తా ఉందని ప్రాజెక్టులు పూర్తవడానికి డబ్బులు కేటాయించకపోగా రాష్ట్ర విభజన సమయంలో పంపిణీ చేసిన కృష్ణా జలాలను తెలంగాణలో ఎన్నికల నేపథ్యంలో రాజకీయ లబ్ధి కోసం బిజెపి కృష్ణా జలాల పునః పంపిణీ పేరుతో అక్టోబర్ రెండవ తేదీన గెజిట్ నోటిఫికేషన్ విడుదల విడుదల చేసింది ఆ సమయానికి ఢిల్లీలోనే ఉన్న సీఎం జగన్మోహన్ రెడ్డి కనీసం స్పందించకుండా నిమ్మకు నీరుత్తినట్టు వ్యవహరించడాన్ని రాయల సీమ ప్రజలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలియ జేశారు కృష్ణాజిల్లాల పునః పంపిణీని అడ్డుకోకపోతే రాయలసీమ ప్రాంతం ఎడారిగా మారి కరువు, వలసలు, ఆత్మహత్యలకు నిలయంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర విభజన హామీలు అయినా ప్రత్యేక హెూదా సాధించలేకపోయారు కడప జిల్లాలో ఒక లక్ష మందికి ప్రత్యక్షంగా మరో లక్ష మందికి పరోక్షంగా ఉపాధి లభించే సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం శంకుస్థాపనలకు మాత్రమే పరిమితం చేశారని దుగ్గిరాల పట్నం పోర్టు, బందరు పోర్టు, విశాఖ రైల్వే జోన్, కడప బెంగళూరు రైల్వే లైను పెండ్లి మరి దగ్గర ఆగిపోయి దశాబ్ద కాలం గడుస్తున్న పులివెందుల బత్తలపల్లి మీదుగా రైల్వే లైను తీసుకొస్తామని చెప్పడం ప్రజలను మభ్యపెడుతూ విభజన హామీల్లో ఏ ఒక్కటి సాధించకుండా కేంద్రాన్ని నిలదీయకుండా కేంద్రం చెప్పిన ప్రతి పనికి తానా అంటే తందానా అనే పద్ధతుల్లో గంగిరెద్దులాగా తల ఊపుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని కేవలం అధికార లాలసతో అధికారమే పరమావధిగా కేసుల మాఫీ కోసం కేంద్రం చెప్పిందల్లా చేస్తున్న జగన్ రాయలసీమ హక్కులను రాష్ట్ర అభివృద్ధిని మోడీ కాళ్ల దగ్గర తాకట్టు పెట్టాడని విమర్శించారు ఇప్పటికైనా చరిత్రలో రాయలసీమ ద్రోహిగా మిగిలిపోకుండా కృష్ణా జలాల పునః పంపిణీ పైన మీ చేవ చచ్చిన చేతగాని పార్లమెంటు సభ్యులను పార్లమెంటులో గొంతు విప్పి మాట్లాడమనండి చేతకాకపోతే రాజీనామా చేసి పోరాటానికి సిద్ధం కండి అని పిలుపునిచ్చారు సమావేశంలో సిపిఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాదుల్లా, సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి రాములు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, తదితరులు పాల్గొన్నారు.



రైల్వే కోడూరు పట్టణంలో పొట్టి శ్రీరాములు వీధి లో గల కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు దసరా మహెూత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుండి బిందె సేవా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం కోడూరు నందు మేళా తాళాలతో ప్రతి ఒక ఆర్యవైశ్య గృహమునకు వెళ్లి పూజలు అందుకునే విధంగా ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో దాదాపు 30 మంది ఆర్యవైశ్య యువకులు తది తరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమస్యలతో రైతు ఆత్మహత్యాయత్నం



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** కుటుంబ సమస్యలతో ఓ రైతు నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఘటనకు సంబంధించి పోలీసుల కథనం మేరకు వివరాలు.. మండలంలోని బురుజుకు చెందిన లేట్ మల్రెడ్డి కుమారుడు కృష్ణారెడ్డి 55 కుటుంబ సమస్యల కారణంగా మనస్థాపం చెంది నిద్ర మాత్రలు మింగిఆత్మహత్యాయత్నానికిపాల్పడ్డాడు. గమనించిన కుటుంబీకులుబాధితున్ని చికిత్స నిమిత్తం108 వాహనంలో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అత్యవసర విభాగం డాక్టర్లు అతనికి మెరుగైనవైద్యంఅందించడంతోప్రాణాపాయంతప్పి కోలుకుంటున్నాడు.పోలీసులుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## చింతకుంట వారి వివాహ వేడుకల్లో వైకాపా ప్రముఖులు



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణంలో గల షాదీ ఖానా లో చింతకుంట వారి వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం జరిగిన వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా పులివెందుల వైకాపా ప్రముఖులు మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వచనాలు అందించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ ,పురుషోత్తం దేనియల్, వైకాపా నాయకులు మస్తాన్ , సంపత్, సిద్దయ్య, మరియు చింతకుంట వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులను వేధిస్తే పుట్టగతులుండవు

జగన్ సర్కార్ కు టిడిపి జిల్లా సీనియర్ నాయకులు జి.లక్ష్మీరెడ్డి హెచ్చరిక -యుటిఎఫ్ దీక్షలకు రాజకీయ పార్టీలు, పలు ప్రజా సంఘాల మద్దతు



**కడప సిటీ మేజర్ న్యూస్ :** ఉద్యోగ, ఉపాధ్యాయులను వేధిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి పుట్టగతులుండవని తెలుగు దేశం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు అలంఖాన్ పల్లె జి.లక్ష్మీ రెడ్డి హెచ్చరించారు.సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా శాఖ ఆధ్వర్యంలో కడప నగరంలోని యుటిఎఫ్ భవన్లో చేపట్టిన రెండవ రోజు "ఆమరణ నిరాహార దీక్షలను" సందర్శించి మద్దతును తెలియజేశారు.ఈ సందర్భంగా జి.లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ సాధారణ ప్రజలనే కాకుండా ఉద్యోగ, ఉపాధ్యాయులతో సహా అన్ని వర్గాలను వంచించిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. గత ఎన్నికలకు ముందు రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్యోగులు అడగకుండానే అధికారంలోకి వచ్చిన వారంలోపే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తానని మాట ఇచ్చిన విషయం వాస్తవం కాదా అని ఆయన నిలదీశారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించమని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉద్యమిస్తుంటే అంతకంటే ప్రమాదకరమైన జిపిఎస్ విధానాన్ని అమలు చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు.జగన్మోహన్ రెడ్డి హయాంలో ప్రభుత్వ వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని, అందులో ప్రభుత్వ విద్యా రంగం కూడా ఉండటం దురదృష్టకరమన్నారు. ఈ నాలుగున్నరేళ్ళ కాలంలో ఏ ఉద్యోగి కూడా సంతోషంగా లేడన్నారు. దీక్షలకు సంఘీభావంగా పాల్గొన్న ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రమణారెడ్డి, వై.వెంకట సుబ్బయ్యలు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ట్రెజరర్ బి.రాజశేఖర్ రాహుల్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.డి.దేవదత్తం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్, ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, సహాధ్యక్షుడు వై.రవికుమార్, సిపిఎస్ జిల్లా కన్వీనర్ సి.సుదర్శన్ లు దీక్షలో కొనసాగుతున్నారు. రెండవ రోజు వారి ఆరోగ్య పరిస్థితి దిగజారింది.

## సరస్వతి దేవి పూజలు ప్రార్థనలు

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** అజ్ఞాన తిమిరాలను దూరం చేసి జ్ఞానం అనే వెలుగును ప్రసాదించే వాగ్దేవి,బ్రహ్మ చైతన్య స్వరూపిణి, సంగీత సాహిత్యాలకు అధిష్టాన దేవత,చదువుల తల్లి ,సరస్వతీ దేవిని శరన్నవరాత్రులలో భాగంగా మూలా నక్షత్రం రోజున పూజించడం అక్షరాభ్యాసం చేయడం వలన చిన్నారులకు వాక్ శుద్ధి ,జ్ఞానం, సద్బుద్ధి ఏర్పడతాయని టీటీడీ కడప జిల్లా ధర్మ ప్రచార మండలి సభ్యులు తుపాకుల శ్రీనివాసులు అన్నారు శుక్రవారంఆశ్వయుజశుద్ధషష్టిమూలానక్షత్రం శుభ సందర్భంగా రామాయపల్లె ఎంపీపీ పాఠశాలలో జ్ఞాన సరస్వతి దేవి సన్నిధిలో చిన్నారులకు సరస్వతీదేవి పూజలు,ప్రార్థనలు,అక్షరాభ్యాసకార్యక్రమాలునిర్వహించడంజరిగింది చిన్నారులకు పలకల తో పాటు నోటు పుస్తకాలను పంపిణీ చేసి తీర్థ ప్రసాదాలను అందించారుకార్యక్రమంలో పాఠశాల చిన్నారులు 30 మంది పాల్గొన్నారు



## సరస్వతీ దేవి అలంకారంలో శ్రీచౌడేశ్వరి దేవి

- భక్తులకు అల్పాహారం పంపిణీ చేసిన ఆలయ కమిటీ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని నీరుగట్టు వారిపల్లెలో వెలసిన శ్రీచౌడేశ్వరి దేవి ఆలయంలో శరన్న వరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగలా సాగుతున్నాయి.ఆరవ రోజైన శుక్రవారం అమ్మవారు సరస్వతి దేవీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పు రామచంద్ర ఆధ్వర్యంలో ఆలయ కమిటీ పర్యవేక్షణలో ఈ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి పంచామృతాభిషేకం,అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు,మహా మంగళ హారతులు తీర్థ ప్రసాద వినియోగం కొనసాగాయి.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు,రాధాకృష్ణ సిల్క్స్ అండ్ టెక్స్ టైల్స్ అధినేత ఉప్పు రామచంద్ర మాటాడుతూతొగటవీరక్షత్రియుల ఆరాధ్య దైవం శ్రీచౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రతి ఏడాది దసరా వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. అదేతరహాలో ఈ ఏడాది దసరా ఉత్సవాలకు బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారు వివిధ అలం కరాల్లో భక్తులకు దర్శనమిస్తారన్నారు.ప్రతిరోజు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించడం జరుగు తోందన్నారు.అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆలయకమిటీకార్యదర్శి ప్రభాకర్,కోశాధికారి రామిశెట్టిలోకేష్,గౌరవఅధ్యక్షులుమోడెం వెంకట్ర మణ, గౌరవ ఉపాధ్యక్షులు మోడెం సిద్ధప్ప,కె.వి.నాగరాజు, టి.లక్ష్మీ నారాయణ, లక్ష్మీ ప్రింటర్స్ వెంకట్రమణ, పురాణంచంద్రశేఖర్,మాజీ కౌన్సిలర్లు ఆంజనేయులు,నాగరాజు మాజీ కోశాధికారి కమలామర్రి కృష్ణ,చౌడేశ్వరిదేవియువజన సేవా సంఘం సభ్యులు నార్నవరం వెంకటేష్,ఉప్పు శ్రీనివాసులు, బండి పవన్ కుమార్ పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# సిరిపురి కాంప్లెక్స్ ను ప్రారంభించిన ఎంపీ అవినాష్ రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తెస్తున్న నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం పట్టణం లోని టీబీ రోడ్డు వైఎంఆర్ కాలనీ మలుపు వద్ద నూతనంగా నిర్మించిన సిరిపురి మున్సిపల్ కాంప్లెక్స్ ను ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైస్ చైర్మన్లు పాతకోట బంగారు మునిరెడ్డి, ఖాజా,పలువురుకౌన్సిలర్లు వైసిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రొద్దుటూరులో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని, ఎన్నడూ లేనివిధంగా వైసీపీ ప్రభుత్వ





హయాంలో సంక్షేమ పథకాల అమలులో కానీ నియోజకవర్గ అభివృద్ధి కానీ ఎక్కడ రాజీ పడకుండా ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు సౌకర్యాల కల్పనలో తాము పెద్దన్నపాత్రపోషించామని, రానున్న ఆరు నెలల కాలంలో నియోజకవర్గ పరిధిలోని పెండింగ్ పనులన్నీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఆయన తెలిపారు.

## శ్రీ కాత్యాయని దేవిగా చౌడేశ్వరి దేవి



**కె.వి పల్లి మేజర్‌న్యూస్ :** మండలంలో చీనేపల్లి గ్రామపంచాయతీ జాండ్రపేటలో వెలిసిన శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారిని దసరానవ రాత్రులులో భాగంగా శుక్రవారం శ్రీ కాత్యాయని దేవిగా అలంకరించి విశేష పూజలు అభిషేకాలు అర్చనలు అనంతరం అమ్మవారిని భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయ అర్చకులు వేణుగోపాలస్వామి. ఉభయ దారులుగా రమేష్ దంపతులు రాధాకృష్ణారెడ్డి మహేష్ రెడ్డి రెడ్డప్ప రెడ్డి మల్లికమ్మ దంపతులు వ్యవహరించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు

## గాజుల అలంకరణలో మాతమ్మ తల్లి

**నిమ్మనపల్లె మేజర్‌న్యూస్:** శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా నిమ్మనపల్లి పెద్దమాదిగపల్లిలోని మాతమ్మ తల్లి గురువారం గాజుల అలంకరణలోభక్తులకు దర్శనమిచ్చారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక అలంకరణలతో అమ్మవారి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. అమ్మవారి ఆలయాన్ని విశేష విద్యుత్ దీపాలంకరణతో అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనగా, వారికి తీర్థ ప్రసాదాలను అందించారు.



## సరస్వతి దేవి అలంకారంలో వాసవి మాత

సరస్వతి దేవి అలంకారంలో వాసవి మాత..

**వల్లూరు మేజర్‌న్యూస్ :** దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా వాసవి మాతసరస్వతి దేవి అలంకా రంలో భక్తులకు దర్శనం ఇచ్చారు శుక్రవారం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో (అమ్మ వారి శాల)లో జరిగిన పూజా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు శుక్రవారం 6వ రోజు సరస్వతి దేవి అలంకారంలో కొలువై ఉన్నారు రోజుకొక అలంకారంలో వాసవి మాతకు పూజలు చేస్తున్నారు..



## దసరా తర్వాత టిడిపి జనసేన ఉమ్మడి కార్యాచరణ



– నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి,రాందాస్ చౌదరిల స్పష్టం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ దుష్ట పాలన,ప్రజా సమస్యలు,చంద్రబాబు అరెస్టు,జనసేన,టిడిపి పొత్తులపై టిడిపి జాతీయ ప్రదాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి,జనసేన పార్టీ రాయలసీమ కో–కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి చర్చించారు.శుక్రవారం రాత్రి అంగళ్లు సమీపంలో జరిగిన ఓ వివాహ వేడుకలలో టిడిపి జాతీయ ప్రదాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి,జనసేన పార్టీ రాయలసీమ కో –కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి,ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ప్రదాన కార్యదర్శి జంగాల శివరామ్ రాయల్,టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు,టిడిపి ముస్లిం మైనారిటీ నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్ టిడిపి నాయకులు, జనసేన పార్టీ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి,గంగారపు రామదాస్ చౌదరి పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ పరిధిలోని మదనపల్లె, తంబళ్లపల్లె,పీలేరు నియోజకవర్గలలో జనసేన,టీడీపీపార్టీల భవిష్యత్తు గురించి, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ దుష్టపాలన,ప్రజా సమస్యలు, చంద్రబాబు అరెస్టు గురించి చర్చించడం జరిగింది. దసరా పండగ అనంతరం సంయుక్త కార్యచరణతో ప్రజలలోకి వెళ్ళడానికి ప్రణాళిక సిద్ధం చేయడానికి కావలసిన పరిస్థితులపై చర్చించారు.

## సరస్వతీ దేవి అలంకారంలో సర్వమంగళా దేవి అమ్మవారు



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** దసరా మహెూత్సవ నవరాత్రులు లో భాగంగా శుక్రవారం సరస్వతీ దేవి అలంకారంలో సర్వమంగళా దేవి అమ్మ వారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు ఓబులేశ్వరమ్మ , ధర్మకర్త మోహన్ రెడ్డి , కుటుంబ సభ్యులు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరిస్వామిఆధ్వర్యంలో అమ్మ వారికి ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనిఅమ్మవారికినైవేద్యాలుసమర్పించిపూజలు నిర్వహించారు. తొమ్మిది రోజులు పాటు అమ్మవారు రోజుకు ఒక్కొక్క అలంకారంలో భక్తులకు దర్శనమిస్తుందని అర్చకులు శ్రీ హరి స్వామి తెలిపారు. చివరి రోజున అమ్మవారుపురవీధులగుండాఊరేగింపుజరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సూర్యుడు నాయక్ , సుధాకర్ రెడ్డి , ఓబుల్ రెడ్డి , సుదర్శన్ బాబు , తదితరులు పాల్గొన్నారు.

## మిట్స్ కళాశాలలో రోడ్డు సేఫ్టీపై అవగాహన కార్యక్రమం

– హాజరైన మదనపల్లి రూరల్ సీఐ శివాంజనేయులు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు రోడ్ సేఫ్టీపై అవేర్నెస్ ప్రోగ్రాంను శుక్రవారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లె సర్కిల్ ఇన్స్పెక్టర్ శివాంజ నేయులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరహదారి భద్రత ప్రమాణాలను పాటిం చడం చాలా ముఖ్యమన్నారు.మార్నింగ్ వాక్, జాగింగ్ కోసం రోడ్లను ఉపయోగించడం మాను కోండన్నారు.రోడ్డు క్రాస్ చేసే పాదాచారుల పాటి ంచవలసిన ట్రాఫిక్ సూచనలలో అన్ని వైపులా చూసి, సురక్షితమే అనుకుంటే రోడ్డును దాటం డని,మీరు నడుస్తున్న రోడ్డుపైకి వస్తున్న వాహ నాలను గమనించండం చాలా అవసరంమన్నారు. అవి లేనప్పుడు మాత్రమే రోడ్ క్రాస్ చేయండని తెలిపారు.మీరు రోడ్డు దాటబోతు న్నప్పుడు డ్రైవర్ మిమ్మల్ని చూశారని లేదా చూస్తారని ఎప్పుడూ అనుకోకండి, మిమ్మల్ని మీరు రక్షించుకోవడం మీ బాధ్యతేఅనిఅన్నారు.జీబ్రా క్రాసింగ్ ఉన్న ప్రదేశాలలోనే రోడ్డు దాటాలన్నారు. ఈ రోడ్ సేఫ్టీపై మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మనకు ఎన్నో సూచనలను ఇస్తున్నదని, వాటిని మనం పాటిద్దామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ ద్వారకానాథ్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సరస్వతీ దేవి అలంకారంలో అంకాలమ్మ అమ్మవారు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ నడిబొడ్డున వెలసినటు వంటి అంకాలమ్మ తల్లి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తుండగా సాయంకాల సమయాన సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్ర మాల్లో భాగంగా ఉదయాస్తవాన అమ్మవారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ధూపదీప నైవేద్యాల తో అనంతరం వైభవంగా ప్రత్యేక అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు దేవి నామస్మరణలతో ఆలయ లో తమ మక్కులను చెల్లించుకున్నారు. అదేవిధంగా సాయంకాల సమయాన సరస్వతి దేవి అలంకారంలో శోభాయమానంగా ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలోని పాలకమండలి సభ్యులు అధిక సంఖ్యలో హాజరైనటువంటి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## సిపియస్ ,జిపియస్ రద్దు చేసి ఒపియస్ అమలు కోసం యూటి యయఫ్ నిరాహార దీక్ష

**రాజంపేట మేజర్‌న్యూస్ :** యుటియఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నేడు రాజంపేట తాలూకా స్థాయిలోయం పిడీఒ , రాజంపేట కార్యాలయం ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు సి పి యస్ మ రియు జి పి యస్ రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని కోరుతూ నిరవధిక నిరా హార దీక్షను ప్రారంభించడం జరిగింది.ఈ దీక్షలో .నాగేంద్ర,చెంగల్ రాజు,పాపయ్య, రామ చంద్ర,ఉదయ్ భాస్కర్, .విశ్వనాథ్, .నరసింహా రావు, రఫీ తదితరులు నిరాహార దీక్ష లో కూర్చోవడం జరిగింది.యంపిడీఒ అందుబాటులో లేకపోవడంతో ఏఒ అయిన బాలముని స్వామి కి రెండు రోజుల క్రితమే ముందస్తు సమాచారం ఇచ్చి నిరాహార



దీక్షకు కూర్చోవడం జరిగింది.పై అధికారుల ఒత్తిడి మేరకు మా దగ్గర నుంచి ఎలాంటి వివరణ కూడా తీసుకోకుండా యం పిడీఒ శ్రీమతి యస్ .ఫణి రాజ కుమారి వచ్చి నిరాహార దీక్షకు అనుమతి లేదంటూ దీక్షా శిబిరాన్ని తొలగించారు.అయిననూ అక్కడే ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపే హక్కు కూడా లేదా అంటూ మధ్యాహ్నం వరకు దీక్ష ను కొనసాగిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియూ జిల్లా అధ్యక్షులు రవి కుమార్,యస్ యఫ్ ఐ రీజనల్ కన్వీనర్ నరసింహ సంఘీభావం ప్రకటిం చారు.ఈదీక్షలో .నాగేశ్వర గౌడ్ .వెంకట సుబ్బయ్య, పి.సాంబశివరావు,. శ్రీనివాసులు, వెంకట సుబ్బ య్య, .ఈశ్వరయ్య, .తులశమ్మ, అరుణా దేవి,భాగ్య లక్ష్మీ, లలితా దేవి, రిటైర్డ్ ఉపాధ్యాయులు సుబ్బరాజు,.సుబ్రమణ్యం తదితరులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

## అపర భగీరథుడు చంద్రబాబు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** రాయలసీమజిల్లాలు సస్యశ్యామలంగా వుండాలని, రైతుల శ్రేయస్సుకోరి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నాగార్జునసాగర్ కుడి కాలువ నుండి కెసి కెనాల్ ద్వారా కర్నూలు, కడపజిల్లాలకు ఏకంగా 150 టిఎంసి ల నీటిని, ఆంధ్రరాష్ట్రానికి ప్రతి ఏటా అవసరమయ్యే 1500 టిఎంసి ల నీటిలో పదవశాతం నీటిని ప్రజలు తాగడానికి, పరిశ్రమలకు, నారా చంద్రబాబునాయుడు పై కక్షపూరితంగా అక్రమకేసులు పెట్టి అరెస్ట్ చేయించిన వైఎస్.జగన్మోహన్ రెడ్డి పైశాచికత్వానికి నిరసనగా పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో వరుసగా 41 వ రోజు స్థానిక గోపవరం దగ్గరున్న కెసి కెనాల్ వద్ద బాబు తోనే మేము అంటూ నారా చంద్రబాబునాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో నిర్దోషిగా బయటకు రావాలని ప్ల కార్డుల(ప్రకటనా పత్రాలు)తో నిరసన తెలియజేసిన ఈ కార్యక్రమంలో పట్టణ సిబిఎన్ ఆర్మీ ఇన్ఛార్జ్ సిజె.వెంకటసుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ కార్యదర్శి సి.సిద్ధయ్య, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, నందమూరి యువసేవాసమితి కార్యదర్శి డా.మచ్చా నాగభూషణం(అఖండ), నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాల్సిందే

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** జిల్లాలోని అంగన్వాడి కార్యకర్తలు మరియు సిబ్బంది బాల్య వివాహాలను అరికట్టాల్సిందేనని ఐసిడిఎస్ పీ డి ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం కోడూరు పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో అంగన్వాడి 5 మండలాల కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలను అరికట్టాలని చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలని, ఆమె సూచించారు. ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కటినంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ముఖ్యంగా చిన్నారులకు ఇచ్చే పాలు గుడ్లు , పలు రకాల పదార్థాలు తారీఖును పరిశీలించి తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా బాలింతలకు చిన్నారులకు ఇచ్చే ఆహారం పట్ల అంగన్వాడీలు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఆమె సూచించారు. మరల ఒక నెలలో పరిశీలనకు వస్తామని ఆమె తెలిపారు .ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తేలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిడిపివోలు సౌభాగ్యమ్మ, సరళాదేవి, ప్రవళిక, రాజేశ్వరి తో పాటు సిబ్బంది యశోద, మణిమ్మ సుబ్బ లక్ష్మమ్మ, నిర్మల, నిర్మలాదేవి, వెంకటరత్నమ్మ, జయ లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మాటలను మట్టిలో చల్లి కత్తులు మొలిపించిన కవి గుంటూరు శేషేంద్ర శర్మ

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: 50పైగా రచనలు చేసిన యుగకవి గుంటూరు శేషేంద్ర శర్మ జయంతి వేడుకలు స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఘనంగా జరిగాయి.మొదట వారి చిత్రపటానికి ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, రచయిత జింకా సుబ్రహ్మణ్యం పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నంద్యాల డిగ్రీ కళాశాల సహాయ ఆచార్యులు కాటంరెడ్డి రామలింగారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ శేషేంద్ర రచించిన నాదేశం నా ప్రజలు,కాలరేఖ కావ్యాలు ఇంగ్లీష్ హిందీ, బెంగాలీ, ఉర్దూ వంటి భారతీయ భాషలే కాక నేపాలి, గ్రీకు మొదలైన విదేశీ భాషల్లోకి కూడా అనువాదం అయ్యాయి. నా దేశం నా ప్రజలు కావ్యం నోబెల్ నామినేట్ కు కూడా ఎంపికైంది. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు శ్రీనివాసులు ఉపాధ్యాయులు వారాధి మధు సాహితీప్రియులు సుబ్రహ్మణ్యం, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ మాతను దర్శించుకున్న ఎంపి అవినాష్ రెడ్డి



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** స్థానిక పట్టణంలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలకు శుక్రవారం విచ్చేసిన ఎంపి అవినాష్ రెడ్డి, అనంతరం పట్టణంలోని మెయిన్ బజార్ లో ఉన్న శ్రీ వాసవీ మత్కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయం (అమ్మవారి శాల) లో వాసవీ అమ్మవారిని దర్శించుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ భీముని పల్లె లక్ష్మీదేవి, పద్మశాలీయ కార్పోరేషన్ ఛైర్మన్ జింకా విజయలక్ష్మి, కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మీదేవి, జేసీఎస్ జిల్లా కన్వీనర్ కల్లూరు నాగేంద్ర రెడ్డి, మాజీ టిటిడి బోర్డు మెంబరు మారుతీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నాయకులకు కార్యకర్తలకు దేశాన్ని నిర్దేశించిన టిడిపి ఇన్ఛార్జ్

**యర్రగుంట్ల మేజర్ న్యూస్:**తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలతో జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రూపేష్ సుబ్బిరామిరెడ్డి శుక్రవారం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కార్యక్రమాలు రాబోవు రోజుల్లో ఎలా చేయాలి అన్న విషయాలపై చర్చించారు. అనంతరం బాబుతో నేను అనే కార్యక్రమాన్ని ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను వివరిస్తూ ముందుకు సాగారు. కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు మండల ఇన్ఛార్జ్ జయరామిరెడ్డి యర్రగుంట్ల టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలలో సరస్వతి దేవి అలంకారం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ఆరు రోజులుగా పట్టణంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు శుక్రవారం సరస్వతి దేవి అలంకారం నిర్వహించారు. పట్టణంలోని బజార్ మెయిన్ బజార్ లో ఉన్న వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో, పట్టణం నడిబొడ్డున ఉన్న శివాలయం, పాత మార్కెట్ లో ఉన్న చెన్నకేశవ స్వామి ఆలయం, రత్నాల వెంకటేశ్వర స్వామి ఆలయం, శాస్త్రి నగర్ లోని రాజరాజేశ్వరి ఆలయం, వై ఎమ్ ఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి దేవాలయం, హౌసింగ్ బోర్డ్ లోని పెద్దమ్మ తల్లి ఆలయం, రామేశ్వరంలోని రామలింగేశ్వర స్వామి ఆలయం లో ఆరో రోజు అమ్మవారికి సరస్వతి దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## శ్రీ సరస్వతి దేవి అలంకారంలో చౌడేశ్వరి దేవి



**చెన్నూరు మేజర్ న్యూస్:**దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన చెన్నూరులో దసరా ఉత్సవాలు కన్నుల పండుగ నిర్వహిస్తున్నారు.ఆరవ రోజు శుక్రవారం చెన్నూరు శ్రీ రామలింగ చౌడేశ్వరిదేవి ఆలయంలో ఉదయం నుంచి అమ్మవారికి గణపతి పూజ అభిషేకములు అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. సాయంత్రం ఆరు గంటల నుంచి అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు.ఆరవ రోజు కూడా వివిధ ఆలయాల్లో భక్తులు అమ్మవార్లను దర్శించుకునేందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ముఖ్యంగా మండలంలోని రామనపల్లి గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు గ్రామంలోని పురవీధులలో కలశ చెంబులతో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం ఆలయం నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## పరశురాముని అవతారంలో శ్రీకృష్ణుడు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** స్థానిక పట్టణంలోని శివాలయం వీధిలోని శ్రీకృష్ణాలయంలో గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్ర మహోత్సవంలో భాగంగా శుక్రవారం పరశు రాముని అవతారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శం

–ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి



**చెన్నూరు మేజర్ న్యూస్:**గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని కమలాపురం శాసనసభ సభ్యులు పి.రవీంద్రనాథ్ రెడ్డి,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి లు పేర్కొన్నారు.మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని శుక్రవారం సాయంత్రం వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే పాలనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకురావడం జరిగిందన్నారు.దీని ద్వారా యువతకు లక్షలాది ఉద్యోగాలు ఇవ్వడమే కాకుండా గ్రామ వాలంటీర్ వ్యవస్థను తీసుకురావడం తద్వారా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సంక్షేమ పథకాలు అందించడంతోపాటు వారికి అవసరమైన సర్టిఫికెట్లను అందించడం జరుగుతుందన్నారు.గతంలో జన్మభూమి కమిటీల ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందదేవని నేడు అలాంటి ఇవన్నీ లేకుండా చేసి సంక్షేమ పథకాలు అర్హులైతే చాలు నేరుగా వారి బ్యాంకు ఖాతాలోనే సంక్షేమ పథకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు, ఇందులో కులం కానీ మతం కానీ పార్టీలు గాని చూడడం లేదని ఆయన అన్నారు, రాష్ట్రంలో 2 వేల జనాభాకు ఒక సచివాలయం,వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్,రైతు భరోసా కేంద్రం,డిజిటల్ లైబ్రరీలు, పాల కేంద్రాలు వంటి వాటిని తీసుకురావడంతో పాటు అక్కడి గ్రామ ప్రజలు పనులు మానుకొని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా సాగిస్తున్నదని ఆయన అన్నారు.ఇంతటి బృహతరమైన కార్యక్రమాలు చేపట్టడం ద్వారానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల మనసులో స్థిర స్థానం సంపాదించుకున్నారని ఆయన తెలిపారు.గత ప్రభుత్వంలో ప్రజలకు కీడు చేయడమే తప్ప మేలు చేయలేదని తెలిపారు.చంద్రబాబు కల్లబొల్లి మాటలే తప్ప హామీలు నెరవేర్చేది ఏమి ఉండదని, ప్రజలు ఎవరు నమ్మరని ఆయన పేర్కొన్నారు.అదే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతానే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజలకు వారి ఖాతాలలోకి డబ్బులు వేయడం జరుగుతుందన్నారు.సచివాలయ వ్యవస్థ ద్వారా ఆ గ్రామంలోనే గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించుకునేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను నియమించి ప్రజలకు అందుబాటులో ఉంచారు అన్నారు.

## చౌక బియ్యం పేదలకు ఇవ్వాలని వినతి పత్రం

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** స్థానిక పట్టణంలోని 7 వార్డు, సంజీవ నగర్ కు చెందిన దళిత ప్రజలు దాదాపు 300 కుటుంబాలకు గడిచిన మూడు నెలలుగా రేషన్ వ్యాను రాక వాళ్లకు రావాల్సిన చౌక బియ్యం వారికి ఇవ్వక మూడు నెలలుగా అక్కడ ఉన్న స్థానిక కౌన్సిలర్లను, సచివాలయంలోని సిబ్బందిని వెళ్లి ఎన్ని మార్లు మొరపెట్టుకున్నా వాళ్ళు ఈరోజు రేపు అంటూ దాటవేస్తూ మూడు నెలలు గడపడం జరిగింది. దానికి నిరసనగా ఈరోజు మాకు చౌక బియ్యం అందించమని తాహసిల్దార్ కార్యాలయం నందు నిరసన తెలిపి తాసిల్దార్ లేకపోవడంతో డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలుగుదేశం పార్టీ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నయ్య, బండారు రాజ కులయప్ప, స్థానిక ప్రజలు పుల్లయ్య, చంద్రకళ, నాగన్న దాదాపు 200 మంది దళిత ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన వైసీపీ నాయకులు



**కలసపాడు మేజర్ న్యూస్** :కలసపాడు మండలం రాజుపాలెం గ్రామ వాస్తవ్యులు ఏపీ టూరిజం డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి గారి కుమార్తె లక్ష్మి సౌమ్య – చంద్రమోహన్ రెడ్డిల వివాహ కార్యక్రమానికి మరియు కాశినాయన మండలం గొంటువారి పల్లి వాస్తవ్యులు బోయిళ్ల గోపాలరెడ్డి గారి కుమారుడు అశోక్ కుమార్ రెడ్డి – రాజేశ్వరి ల వివాహ కార్యక్రమానికి హాజరై వధూ వరులను ఆశీర్వదించిన బద్వేల్ నియోజకవర్గం వైసిపి నాయకులు నల్లేరు.. విశ్వనాథ రెడ్డి ,కాశినాయన మండల జడ్పిటిసి డి.సత్యనారాయణ రెడ్డి . వీరితోపాటు కాశినాయన, కలసపాడు మండలాలకు చెందిన వైసిపి నాయకులు, యువ నాయకులు వైసిపి కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## స్మశాన సమాధులను కాపాడండి

**కడప, మేజర్ న్యూస్:** కడప వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు మరియు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ యాకూబ్ సాహెబ్ మసీదు మరియు స్మశానము ఏర్పడి 150 సంవత్సరాలు కావస్తుంది. కరోనా సమయంలో కూడా ఈ స్మశానంలో కులాలకు మతాలకు అతీతంగా మృతదేహాలు ఖననం చేశారు. ముస్లింల మత విశ్వాసాల ప్రకారం చనిపోయి సమాధి చేయబడిన వారి ఆత్మలకు అంతిమ దినాన ప్రళయ దినాన అల్లాహ్ వారి ఆత్మలను సమాధులలో నుండిలేపి వారిపాప పుణ్యము లను లెక్కించి వారికి స్వర్గ నరకాలను ప్రాప్తింప చేస్తాడు. సమావేశంలో అమీర్ బాబు, ఎస్ ఏ సత్తార్, నాసిర్, అహ్మద్ అలీ ఖాన్, సలావుద్దీన్, దస్తగిరి, అక్రమ్, షా మహమ్మద్, ఇమ్రాన్, తౌసిఫ్ పాల్గొన్నారు.